Reg. No. 1118.
315435
Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా
Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 30-7-42 * No. 117

మిత్రమండలిరాజ్యాలపూచీనికాంగ్రెసుకోరలేదు

తమ విధ్యుక్తధర్మమును నెరవేర్ప భారతీయులకు స్వాతంత్ర్యం అవసరం

మిత్రమండలి విజయానికి భారతస్వాతంత్ర్యం అవసర మని మహాత్ముని ప్రకటన

వార్ధా, జూలై 28:—

భారత స్వాతంత్ర్యము విషయమై అమెరికా చైనా రష్యాల పూచీని కాంగ్రెసు అంగీకరించునా అని యున్నైటెడ్ ప్రెస్ ప్రతినిధి అడిగినప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచు గాంధిమహాత్ముడు ఇట్లు చెప్పెను:—

భారతదేశమునకు స్వాతంత్ర్యమిచ్చెదమని గ్యారంటీ చేయవలసినదిగా కాంగ్రెసు కోరుటలేదు. ఇప్పుడే వెంటనే స్వాతంత్ర్యం అవధరము. యుద్ధానంతరం బ్రిటిషువారు యివ్వరనే అపనమ్మకముచేత ఆమాట అనడం లేదు. మిత్రమండలి పక్షమున పోరాడి విజయము సాధించుటకు భారతీయులకు సాధ్యమైనయెడల, ఆరీతిగా తమ శక్తి వంచనలేకుండా పోరాడగల్గుటకు భారతదేశము యిప్పుడు వెంటనే స్వతంత్రరాజ్యము కావలసియున్నది.

తాత్కాలికప్రభుత్వాధికార మెట్లా ఏర్పాటుచేస్తారు?

ప్రశ్న:—బ్రిటిషువారు తమ అధికారమును ఇండియాలో రద్దు చేస్తే, సద్యః తాత్కాలికంగా ఎటువంటి ప్రభుత్వవర్గము ఏర్పాటుచేయబడును? ఆప్రభుత్వ వర్గములో మెంబర్లుగా బహుశః ఎవరెవరుండగలరు?

మహాత్ముడు:— భారతదేశము స్వతంత్రరాజ్యంగా నిర్ణయింపబడినప్పుడు, ఏమి యేర్పాటుజరుగునో ప్రస్తుతంలో స్యంచెప్పుట సులభసాధ్యంకాదు. కాని విదేశాధికార స్థానే కట్టుదిట్టమైన స్వదేశాధికారమును ప్రతిష్ఠించవలెనంటే, దేశములోని వివిధపక్షములవారి సమ్మతిని పొందిన ప్రభుత్వవర్గమే ఏర్పాటు చేయబడును. దేశములోఉన్న ఉభయపక్షములలోను ఒకపక్షమువారు ఆ విదేశ ప్రభుత్వాధికారవర్గము నాశ్రయించుకొని మెహర్బానీలు పొందుచున్నంతకాలము, అనగా, ఉభయులకు మధ్య ఆమూడోవారు ఉన్నంతకాలమూ ఉభయ రాజకీయ పక్షములకు సమాధానభావము ఏర్పడజాలదు. ఉభయులు సమ్మతించిన ప్రభుత్వవర్గము నేర్పాటు చేయుట దుష్కరము. స్వాతంత్ర్యము ప్రకటింపబడినతోడనే, పరిపాలనాధికారమును దేశములో పలుకుబడిగల ముస్లింలీగు, కాంగ్రెసు పక్షములతో సహా ఏ పార్టీవారికైనను ఒప్పచెప్ప వచ్చునని కాంగ్రెసు ప్రెసిడెంటు ఇదివరకే సూచించియుండెను. స్వాతంత్ర్యం యివ్వబడిన విమ్మట దేశములోఉన్న వేర్వేరుపార్టీలతో పరస్పర సమాధానమునకు వచ్చుటకును, ప్రభుత్వమును భద్రంగా కట్టుదిట్టము చేయుటకును కష్టమేమియు లేదు. ఎందువల్లననగా, స్వతంత్ర భారతదేశములో ప్రజలందరియొక్క అనుమతిమీదనే ప్రభుత్వచక్రము సాగుచుండవలెను. స్వపరిపాలనా ప్రభుత్వం ఒకవైపున సాగుచుండగా, మిత్రమండలి రాజ్యాలసేనలు యథేష్టంగా నిరాటంకంగా, తమ యుద్ధమును సాగించుకొనవచ్చును. కాని,స్వతంత్ర భారతదేశప్రభుత్వమునకును మిత్రరాజ్యాలకును ఏర్పడుటట్టి ఒడంబడికమరతులకు లోబడ్డిఅట్టి యుద్ధకార్యములు సాగుచుండవచ్చును.



అరాజకము ఏర్పడదా?

ప్రశ్న:—తాత్కాలికనూతనప్రభుత్వం ఏర్పడినప్పుడు దేశంలో అరాజకము ఏర్పడకుండా ఎట్లు నివారించగలరు:—

జవాబు—.తాత్కాలిక ప్రభుత్వము కాంగ్రెసు ప్రెసిడెంటు సూచించిన ప్రకారంగా ఏర్పడినయెడల, అరాజక పరిస్థితులు ఏర్పడజాలవు.

ప్రశ్న-ఇంగ్లండులోని సోషలిస్టుపార్టీ వారును లిబరలుపార్టీవారును, బాయింటుగా ఇండియాకు యుద్ధానంతరం స్వాతంత్ర్యమొసంగ బడునని గ్యారంటీ యిస్తే మీరు తృప్తిచెందగలరా?

జవాబు-నేను మీ మొదటిప్రశ్నకు చెప్పిన జవాబులోనే యీ ప్రశ్నకు కూడా జవాబుకలదు.

తమ విధ్యుక్తధర్మమును నెరవేర్ప భారతీయులకు స్వాతంత్ర్యం అవసరం

మిత్రమండలి విజయానికి భారతస్వాతంత్ర్యం అవసర మని మహాత్ముని ప్రకటన

వార్ధా, జూలై 28:—

భారత స్వాతంత్ర్యము విషయమై అమెరికా చైనా రష్యాల పూచీని కాంగ్రెసు అంగీకరించునా అని యున్నైటెడ్ ప్రెస్ ప్రతినిధి అడిగినప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచు గాంధిమహాత్ముడు ఇట్లు చెప్పెను:—

భారతదేశమునకు స్వాతంత్ర్యమిచ్చెదమని గ్యారంటీ చేయవలసినదిగా కాంగ్రెసు కోరుటలేదు. ఇప్పుడే వెంటనే స్వాతంత్ర్యం అవధరము. యుద్ధానంతరం బ్రిటిషువారు యివ్వరనే అపనమ్మకముచేత ఆమాట అనడం లేదు. మిత్రమండలి పక్షమున పోరాడి విజయము సాధించుటకు భారతీయులకు సాధ్యమైనయెడల, ఆరీతిగా తమ శక్తి వంచనలేకుండా పోరాడగల్గుటకు భారతదేశము యిప్పుడు వెంటనే స్వతంత్రరాజ్యము కావలసియున్నది.

తాత్కాలికప్రభుత్వాధికార మెట్లా ఏర్పాటుచేస్తారు?

ప్రశ్న:—బ్రిటిషువారు తమ అధికారమును ఇండియాలో రద్దు చేస్తే, సద్యః తాత్కాలికంగా ఎటువంటి ప్రభుత్వవర్గము ఏర్పాటుచేయబడును? ఆప్రభుత్వ వర్గములో మెంబర్లుగా బహుశః ఎవరెవరుండగలరు?

మహాత్ముడు:— భారతదేశము స్వతంత్రరాజ్యంగా నిర్ణయింపబడినప్పుడు, ఏమి యేర్పాటుజరుగునో ప్రస్తుతంలో స్యంచెప్పుట సులభసాధ్యంకాదు. కాని విదేశాధికార స్థానే కట్టుదిట్టమైన స్వదేశాధికారమును ప్రతిష్ఠించవలెనంటే, దేశములోని వివిధపక్షములవారి సమ్మతిని పొందిన ప్రభుత్వవర్గమే ఏర్పాటు చేయబడును. దేశములోఉన్న ఉభయపక్షములలోను ఒకపక్షమువారు ఆ విదేశ ప్రభుత్వాధికారవర్గము నాశ్రయించుకొని మెహర్బానీలు పొందుచున్నంతకాలము, అనగా, ఉభయులకు మధ్య ఆమూడోవారు ఉన్నంతకాలమూ ఉభయ రాజకీయ పక్షములకు సమాధానభావము ఏర్పడజాలదు. ఉభయులు సమ్మతించిన ప్రభుత్వవర్గము నేర్పాటు చేయుట దుష్కరము. స్వాతంత్ర్యము ప్రకటింపబడినతోడనే, పరిపాలనాధికారమును దేశములో పలుకుబడిగల ముస్లింలీగు, కాంగ్రెసు పక్షములతో సహా ఏ పార్టీవారికైనను ఒప్పచెప్ప వచ్చునని కాంగ్రెసు ప్రెసిడెంటు ఇదివరకే సూచించియుండెను. స్వాతంత్ర్యం యివ్వబడిన విమ్మట దేశములోఉన్న వేర్వేరుపార్టీలతో పరస్పర సమాధానమునకు వచ్చుటకును, ప్రభుత్వమును భద్రంగా కట్టుదిట్టము చేయుటకును కష్టమేమియు లేదు. ఎందువల్లననగా, స్వతంత్ర భారతదేశములో ప్రజలందరియొక్క అనుమతిమీదనే ప్రభుత్వచక్రము సాగుచుండవలెను. స్వపరిపాలనా ప్రభుత్వం ఒకవైపున సాగుచుండగా, మిత్రమండలి రాజ్యాలసేనలు యథేష్టంగా నిరాటంకంగా, తమ యుద్ధమును సాగించుకొనవచ్చును. కాని,స్వతంత్ర భారతదేశప్రభుత్వమునకును మిత్రరాజ్యాలకును ఏర్పడుటట్టి ఒడంబడికమరతులకు లోబడ్డిఅట్టి యుద్ధకార్యములు సాగుచుండవచ్చును.

అరాజకము ఏర్పడదా?

ప్రశ్న:—తాత్కాలికనూతనప్రభుత్వం ఏర్పడినప్పుడు దేశంలో అరాజకము ఏర్పడకుండా ఎట్లు నివారించగలరు:—

జవాబు—.తాత్కాలిక ప్రభుత్వము కాంగ్రెసు ప్రెసిడెంటు సూచించిన ప్రకారంగా ఏర్పడినయెడల, అరాజక పరిస్థితులు ఏర్పడజాలవు.

ప్రశ్న-ఇంగ్లండులోని సోషలిస్టుపార్టీ వారును లిబరలుపార్టీవారును, బాయింటుగా ఇండియాకు యుద్ధానంతరం స్వాతంత్ర్యమొసంగ బడునని గ్యారంటీ యిస్తే మీరు తృప్తిచెందగలరా?

జవాబు-నేను మీ మొదటిప్రశ్నకు చెప్పిన జవాబులోనే యీ ప్రశ్నకు కూడా జవాబుకలదు.

వారం దినములలోనే ఉద్యమం పూర్తిఫలితమొసగును

భారతస్వాతంత్ర్యంవల్ల ప్రపంచ యుద్ధాలు పరిసమాప్తి చెందునని పటేలుగారి ప్రకటన

అహమ్మదాబాదు, జులై 29:—

అహమ్మదాబాదులో జాతీయవిద్యార్థి సంఘ ప్రారంభోత్సవసందర్భమున విద్యార్థులు సమావేశమైన బహిరంగసభలో ఉపన్యసించుచు చేటి సాయంకాలము సర్దారు వల్లభాయిపటేలుగారు రిట్లు చెప్పిరి:—

గాంధిమహాత్ముని ఈ కట్టకడపటి సత్యాగ్రహోద్యమము స్వల్పకాలము మాత్రమే అతి శీఘ్రంగా సాగింపబడి వారంరోజులలోపుగానే ముగింపబడును.

ఈ పర్యాయము సాగింపబడుఉద్యమము అధమానమైనది ఈ ఉద్యమముతో సంబంధములేకుండా ఏ భారతీయుడునూ తటస్థముగా నుండుటకు వీలు లేదు.

విద్యార్థులు తమచదువులు చాలించి యీ ఉద్యమములో చేరవలెను. భారతదేశములోని విద్యార్థిప్రపంచములో కొన్ని విభేదములుండెను. కాని ఆవిభేదములన్నియు యిప్పుడు సమన్వయము కావలెను. భారతీయులను వీలదీయవలెనని మరొక మాటవవారు ప్రయత్నములు చేయుచున్నారు.

పాలనాధికారం ఎవరికిచ్చినా చింతలేదు

భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వబడినట్లయితే, దేశముయొక్క పరిపాలనాధికారమును మహమ్మదీయులకే ఒప్పగించుటకు కాంగ్రెసువారు సిద్ధముగా నున్నారు. ఈ ఉద్యమసంకల్పమును కాంగ్రెసువారు విరమించవలెననైనా యి కార్యవర్గ సభ్యులు కాంగ్రెసువారికి హితోపదేశము చేయ సాగించిరి. కాంగ్రెసుపక్షమువారు రెండున్నర సంవత్సరములకాలము మాత్రమే ప్రభుత్వాధికార పదవులను చలాయించియుండిరి. ఆకాలములో వారు తమ శక్తిలోపములేకుండా ప్రజలకుసేవచేసియుండిరి. కాంగ్రెసువారు పడిన శ్రమ ప్రయాసల ఫలితముగా ఇతరులకు పెద్దఅధికారపదవులు లభించియున్నవి. వారిప్పుడు చెప్పుచున్నదేమనగా:- కాంగ్రెసుకు చాలా స్వల్ప అనుచరవర్గముమాత్రమేకలదని వాటించుచున్నారు బొంబాయినగరమందు అఖిలభారతకాంగ్రెసుకమిటీ సమావేశము ముగిసిన పిమ్మట, గాంధిమహాత్ముడు రగ ఉద్యమమును ఉపక్రమించగానే ఆయనకు అంతగా ఎంతమంది అయనను అనుసరింపగలరో అప్పుడు తెలియగలరు. ఇప్పుడు అమెరికను పత్రికలును బ్రిటిషుపత్రికలును చాలా ఆందోళన జెందుచున్నవి. ఇదివరకెన్నడును అవి ఇంత ఆందోళనజెందలేదు.

యుద్ధానంతరం భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వబడుననియు అంతవరకు వేచియుండవలెననియు కాంగ్రెసును కోరుచున్నారు. యుద్ధానంతరం భారతదేశానికి నిజంగా స్వాతంత్ర్యం యివ్వబడేయెడల, యుద్ధం ముగియకపూర్వం ఇప్పుడే ఆ స్వాతంత్ర్యమును భారతదేశానికి ఎందుకు యివ్వకూడదు?

పాత వాగ్దానములకు పట్టినగతి

గత ఐరోపా సంగ్రామకాలమందు చేయబడిన వాగ్దానములు నెట్లింపబడలేదు. ఆసంగ్రామంలో భారతీయులు యేకమై సహాయం చేసినందుకు ఫలితంగా రౌలట్టు చట్టమునున్ను జలియనువాలాబాగు హత్యలున్ను లభించినవి. ఇనుకటి అనుభవములవల్ల కాంగ్రెసు వివేకజ్ఞానమును సంపాదించినది.కనుక, భారతదేశము మీదకు దండెత్తి రానున్న శత్రువు నెదిరించుటకును, భారతదేశము తన్నుతాను రక్షించుకొనుట కొరకున్నూ స్వాతంత్ర్యము కావలెనని కోరుచున్నది.

భారతదేశ స్వాతంత్ర్య ప్రదానమన్నదే ప్రపంచ యుద్ధములన్నియు సరిసమాప్తి నొందగలవు.

ఇంగ్లాండులో పంటల అభివృద్ధి



ఇతరదేశములందువలెనే ఇంగ్లాండులోకూడ ధాన్యపుపంటల నభివృద్ధి చేయుటకై గట్టిప్రయత్నములు జరుగుచున్నవి. కొత్తభూములలో యంత్రసహాయంతో స్త్రీలు వ్యవసాయపుపనులచే యుటను ఈచిత్రంచూపుచున్నది.

మంచూరియాకు జపానుసేనలు

22 డివిజను లచట ఉన్నట్లు చైనా వార్త

వ్లాడివాస్టకు వైకి పోయెదరా?

చుంకింగు, జూలై 30:—

మంచూరియాకు పోవలెనని కిందటివారం హానానురాష్ట్రమునుంచి 40 వేల జపానుసేనలు టింట్సినుకు బయలుదేరినట్లు తెలిసినది.

ఒక చైనా అధికారి బుధవారంనాడు మాట్లాడుతూ, మేనెలనుంచి యింతవరకు అమేసా జపానుసేనలు టింట్సినకు - పూర్తో రైలుమీదుగా ఉత్తరముగాపోవుచు "గ్రేటు వాల్" (చైనా) ఆవల కొన్నిస్థానములకు చేర్చబడినట్లు చెప్పిరి. ఈమధ్య చెకియాంగు పోరాటంలో పాల్గొన్న జపానువిమానములు హోంకుచో విమానాశ్రయంనుంచి ఒకనెలకిందట బయలుదేరి ముక్డెను చేరినట్లు తెలిసినది.

మంచూరియాలో 22 డివిజన్లు, కొరియాలో రెండు, దక్షిణపసిఫికునుండి మరి రెండు డివిజనులు మొత్తం 5 లక్షల సైన్యాన్ని జపాను సమకూర్చినట్లు చైనావార్తలు సూచించుచున్నవి. మంచూరియాలో జపానువారి విమానాలు ఒక వేయి యున్నట్లును, కొరియను సైన్యం 19, 20 జపాను డివిజన్లు హంచునువద్ద వ్లాడివాస్టకు వైకి పోవుటకు సిద్ధముగా నున్నట్లును తెలియుచున్నది.

రెండవరంగం ప్రారంభము కావచ్చును

—(*)—

జర్మను ప్రజలకు జర్మను అధికారప్రముఖుల హెచ్చరిక

లండనుటైమ్సు వ్యాఖ్యానము

జ్యూరిచ్, జూలై 29:—

యూరోపు పశ్చిమభాగముపై బ్రిటను దండెత్తి జర్మనీకి రెండవరంగముకల్పించుట అసాధ్యమని మాతిరిచిగ.జర్మను అధికార ప్రముఖు లాశోరనీమాని అట్టి ఉపద్రవము ఏనిమిషమునైనను ప్రారంభముకావచ్చునని ఇప్పుడు జర్మనుప్రజలను హెచ్చరించుచున్నారు. యూరోపు పశ్చిమభాగములోనున్న జర్మనుసైన్యములు బ్రిటిషు అమెరికను సైన్యముల దండయాత్రను మరలింప సమర్థములై యున్నవని వీరి అభిప్రాయము.

లండనుటైమ్సు వ్యాఖ్యానము

లండనుటైమ్సు వ్యాఖ్యానము:—

"రెండవరంగముసంగతి యుద్ధపరిస్థితినిబట్టి నిర్ణయము కావలసినదేకాని జనబాహుళ్యము బహిరంగసభలలో చేతులెత్తి వోటుచేయుట వలన కాదు. బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రములు ఏ కాభిప్రాయముతో వ్యవహరించుట అవసరమే కాని ముఖ్యముగా ఈవిషయమున కార్యనిర్వహణమునకు బాధ్యులు బ్రిటిషుమంత్రులే. రెండోప్రపంచయుద్ధమును నిర్వహించుచున్న బ్రిటిషుమంత్రులు రెండవరంగమునుగూర్చి సమ్యమైన నిశ్చయము చేసికొనగలరని సంపూర్ణముగా నమ్మముంచవచ్చును."

డాన్‌యుద్ధం

—(11)—

లండను టైమ్సు సమీక్ష

ఉపద్రవం తొలగింప మూడు మార్గాలు

లండన్, జూలై 30:—

దీనవ డాన్‌రంగమున నేర్పడిన ఉపద్రవకరమైన స్థితిగతులవిడమయమై వ్యాఖ్యానము గావించుచు, టైమ్సుపత్రిక సంపాదకీయ వ్యాసములో నీ క్రిందివిధముగా వ్రాయుచున్నది:—

నూనెబావులను, నూనెను పరిశుభ్రము చేయు యంత్రసామగ్రిని రక్షించుట ప్రస్తుత సమస్యకాదు. నూనెసచ్చు మార్గములను రక్షించుట ప్రస్తుత సమస్యయై యున్నది. రష్యాలో నుత్పత్తియగు నూనెలో 100 కి90 వంతులు కాకససులో నుత్పత్తియగుచున్నది. జర్మను లా ప్రదేశములను పట్టుకొని నూనె యితరప్రాంతములకు జెల్లకుండ చేయుచో మహోపద్రవము కలుగును. ఈ మహోపద్రవము కలుగకుండచేయుటకు యిదివరకువలెనే రష్యావారు ఘోరముగా పోరాడెదరనుట నిశ్చయము. రష్యాలో గోదుమలు పండు దేశములో దాబాపు సగము దేశము యిదివరకే జర్మనులవశమైనది. ఇప్పుడు నూనెగూడ జర్మనులవశమగుచో ఉపద్రవము కలుగును. ఇందువలన రష్యావారు యుద్ధము వాలించరు. కాని పోటుచేయుటకు రష్యావారికి గల శక్తి తగ్గిపోవును. యుద్ధప్రారంభశక్తి రష్యావారికి లేకుండపోవును.

మూడు మార్గములు

ఇట్టి ఉపద్రవము కలుగకుండ చేయుటకు మూడు మార్గములు కలవు. (1) నూనెలబావు లున్నప్రాంతములో సోవియటు సేనలు ఆత్మరక్షణము గావించుకొని తిరుగుదాడులు గావించుట. (2) రష్యా యందలి ఇతరప్రాంతములలో తిరుగుదాడులు గావించుట. - (3) మిత్రమండలివారు హెచ్చుగా సహాయముచేయుట. మొదటిదాని విషయమున, డాన్‌నది మీద సోవియటుసైన్యములు జర్మనులను నిలవరింపజాలనిచో, వాల్గామీద వారిని నిలవరించునవకాశము లుండనని కొంతమంది వాదింపవచ్చును. తిరుగుదాడికి వరోనెజ్ ప్రాంతము చాలఅనుకూలముగా నున్నట్లు కనబడుచున్నది. మూడవమార్గము విషయమై యిచ్చట వివరముగా నర్చింప వీలు లేదు. కాని రష్యావారికి మిత్రమండలివారు హెచ్చుగా సహాయము చేయుటంత అవసరమైనా అధికారులు, అధికారేతరులుగూడ నాలోచింపనగియున్నది. జర్మనుల నెదిర్చి రష్యావారు ఘోరముగా పోరాడుచున్నారు. ఇంత ఘోరముగా పోరాడినప్పటికి వారు జర్మనుల దుర్నయములను భగ్నము చేయజాలక పోయినచో, నందువలన మిత్రమండలివారి కెంత అనర్థము వాటిల్లునో యెవరికివారాలోచించి నిర్ణయించుకొనవచ్చునుగాక!

ARPARPARPARPARPARPARPARPARPARPARPARPARPARP

డైమండ్ సైరన్సు

సింగిల్ టైప్

* దృఢమైన నిర్మాణము
* నిర్దుష్టమైన పరికరములు
* 5 మైళ్ల వరకు వినిపించును

సరసమైన ధరలు



మాన్యుఫాక్చరర్లు:—
ఆంధ్ర యింజనీరింగ్ కంపెనీ,
మెకానికల్ అండ్ ఎలెక్ట్రికల్
యింజనీర్లు, బెజవాడ

ఇంకను వి. ఆర్. వి. పరికరములు, ఆయిల్ ఎక్సుపెల్లరులు, బొగ్గుగ్యాస్ జెనరేటర్లు, ఒడవ పనిముట్లు తయారుచేయబడును.

ARPARPARPARPARPARPARPARPARPARPARPARPARPARP

హాంబర్గు

మూడు రాత్రులలో రెండు దాడులు

గొప్పమంటలు చెలరేగుట

లండన్, జూలై 29:—

నిన్న రాత్రి 1ఖ్క్షవసంఖ్యగల ఆర్. ఏ. యఫ్. విమానాలు మళ్లీ హాంబర్గుమీద దాడి జరిపినట్లు అధికారరీత్యా తెలుపబడుచున్నది. 32 బాంబ్లు కన్పించుటలేదు.

మూడురాత్రులలో ఆర్. ఏ. యఫ్. బాంబర్లు హాంబర్గుమీద రెండోమారు దాడి జరిపిన వర్తమానమును విమానమంత్రివర్గ ప్రకటన తెలుపుతూ యీలా వివరించెను. నిన్న రాత్రి అనేక బాంబ్లు మళ్లీహాంబర్గుమీద దాడివెడలెను. ఆర్. ఏ. యఫ్. విమానాలు దెబ్బతీయనెంచిన స్థలముపై మేఘాలుక్రమ్ముకొని యుండినందున మన విమానాలు క్రిందుగానుండి బాంబుచేయగల్గెను. గొప్పమంటలు చెలరేగుట కానవచ్చెను. పల్లపు దేశాలలోని విమానాశ్రయాలుకూడా బాంబు చేయబడెను.

మన పోరాటవిమానాలు శత్రుస్థావరాలమీదికి వెళ్లి ఆక్రమిత ఫ్రాన్సులో రైల్వేలు యితర లక్ష్యాలమీదను ఫ్రెంచికోస్తాలో శత్రునావలమీదను దెబ్బతీసెను. ఈ పనులకు వెళ్లిన విమానాలలో 32 బాంబర్లు 3 పోరాటవిమానాలు కన్పించుటలేదు నిన్నటిరోజున మన కోస్తా పహరా విమానాలు రెండు శత్రువిమానాలను నాశమొనర్చెను.

కియాంగ్సీలో మూడు పట్టణాలమీద పోటు

కొన్ని ముఖ్యస్థలములు చైనావశమగుట

లండన్, జూలై 29:—

చైనీయసేనలు కియాంగ్సీ రాష్ట్రములో, క్వెయికీ, ఇంగ్టాన్, లించ్వాన్ అనే పట్టణాలవద్ద ఆయుపట్టువంటి స్థలాలను ఆక్రమించినట్లు యీరాత్రి చైనీయ ప్రకటన తెలుపుచున్నది. ఈ చోట్లనుండి చైనీయులు పై మూడుపట్టణములమీద దాడి వెడలుచున్నారు.

హాంకోకు వాయవ్యమున టాహాంగ్టాన్ కొండలలో చైనాసేనల స్థావరాలమీద జపానీయదాడులు ప్రతిఘటింపబడెనని కూడా యీ ప్రకటన తెలిపెను.

తూర్పు కియాంగ్సీలో పోరాటం

బొంబాయి, జూలై 29:—

తూర్పు కియాంగ్సీరంగంలో లించ్వాను యాన్షాను సమీపమున పోరాటం సాగుచున్నదని యుద్ధరంగంనుండి యీవాళ అందిన వార్తలు తెలుపుచున్నవి. ఆదివారం మధ్యాహ్నమున చీనా సేనలు యాన్షానువద్దను, టింగ్లిన్ ఉత్తరమునను శత్రుసేనలపై దెబ్బతీసెను. దారుణముగా పోరుజరిగినతరువాత శత్రుబలము క్షీణించి ఓడిపోయే సమయమున వేరే సైన్యాల సాహాయ్యము అందెను. అపుడు వారు కొత్తగా పోటుప్రారంభించగా కొత్త సాహాయ్యము వచ్చిన చైనీయులు శత్రువాదులను తిరుగగొట్టిరి. శత్రువుకు విశేషనష్టము కలిగెను.

సోమవారంనాడు దుదయమున మరొక జపానుదళము టింగ్లిన్‌నుండి పశ్చిమముగా త్రోసికొనివచ్చెను. కాని మధ్యాహ్నమున యీ దాడి తిరుగగొట్టబడెను.

జపానీయదళ మొకటి ఆదివారంనాడు చాంగ్‌యోఫోమీద దాడి జరపలేదు. చైనీయులు వారిని ప్రతిఘటిస్తూ పోరాడుచుండిరి.

హోనానురంగంలో సిన్యాంగ్ వద్ద అనేక జపానీయ దాడులను చైనీయులు జయప్రదముగా తిరుగగొట్టిరి. జపానీయులకు చాలా నష్టం కలిగెను.

నోటీసు

బెజవాడ మ్యునిసిపాలిటీ

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1942-43 సంవత్సరములో మిగిలిన కాలములో అనగట్టడినవను మ్యునిసిపల్ ఫీజు వసూలు చేయుటకు ఫీజు వసూలు చేసుకొనుటకు 7-8-42 తారీఖు సాయంకాలము 3 గంటలకు బెజవాడ మ్యునిసిపల్ ఆఫీసులో వేలం వేయబడును. పాటపాడుటకు ధరావతు మొత్తం రు 200/-లు. వివరములు వ్రాసి తెలుసుకొనవచ్చును.

కమీషనరు.

యేలం నోటీసు

మద్రాసు కార్పొరేషన్

కార్పొరేషనులో పనికిరాని పాత రికార్డులు పారవేయబడెదగినవి 10-8-1942 తేదీ మధ్యాహ్నము 3 గంటలకు మద్రాసు కార్పొరేషన్ కమీషనరుగారి పెర్సనల్ అసిస్టెంటుసమక్షమున, రిపన్ భవనములలోని రికార్డురూమునందు అమ్మబడును.

అమ్మకము యొక్క వరతులు, యేరోజునైనను ఉదయం 10-30 గం॥ మొదలు మధ్యాహ్నము 3 గం॥లలోపుగా మద్రాసు కార్పొరేషన్ జనరల్ డిపార్టుమెంటులో తెలిసికొనవచ్చును.

యేలము చేయబడెనన్న లాటులను అవసరమనుచో, పైన తెల్పిన వేళలో, రికార్డు రూమునందు చూచుకొనవచ్చును.

రిపన్ బిల్డింగ్సు
28-7-42

ఓ. పుల్లారెడ్డి,
కమీషనరు.

కవిరాజ యస్. కె. చక్రవర్తి

రిత్పుదెనీ నాలుగు దుమూసములు నిలిచిపోయిన బహిష్టును గం 6 లలో రాగుచేయును. పోషకాలలో ఖరీదు రూ. 2. సంతానోత్పత్తుమందు శాశ్వతమునూ రూ. 3. లౌకికముగా రూ. 2. కాయులు ఇంగ్లీషులో వ్రాయుదును.

KABIRAJ S. K. CHAKRAVERTY,
P. O. Sirajganj, Beat No. 6, BENGAL.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులోయుంచి సీళ్లు వేసి పంపిన జేవీమహిమచే ఫలితములనువ్రాసి మీ సీళ్లకవరు చూపి పంపుటకు రు. 1-8-0.

శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం,
పెంబుల్ స్ట్రీట్, కాకినాడ.

నెరసిన వెంట్రుక లుండవు

రంగుపేయుటవలన కాదు. నిరపాయకరమగు మా ఆయుర్వేద సువాసనగల నూనె వెంట్రుకలకు సహజమైన నలుపురంగు శాశ్వతముగా చేకూర్చును. నమ్మకములేనిచో డబ్బువాపసు గ్యారంటీ తీసుకొనుడు. కొద్దిగా నెరసినవారికి అనుకూలించు సీసా ఖరీదు రు 2/8/- అంతా నెరసినవారికి రు. 4/- ఆంగ్లమున వ్రాయుడు. మరా: మెదడుకు, కండ్లకు టానిక్‌గా పనిచేయును.

SANKATHARAN OUSHADHALOY
No. 32 P. O. Katrisarai (Gaya.)

మీబిడ్డ ఆరోగ్యమునకు తల్లిపాలే అవసరము

పండిత నోరి రామశాస్త్రులవారి

క్షీరవర్ధని

తల్లిపాలను వృద్ధిచేయును

ఆయుర్వేద నిలయం, బెజవాడ.

ఆర్షరసాయనశాల

ముక్త్యాల (కృష్ణా)

మా ప్రసిద్ధౌషధములనుకొక సారివాడిచూడుడు:

1. అభ్రకభస్మము (అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వ మేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)

మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)

సమస్తాయుర్వేదౌషధములు దొరుకగా వచ్చినగాని, ఉత్తరప్రత్యుత్తరాలు సలహా పొందవచ్చును.

Physician:—
శ్రీరామణ నం. 6.
శాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆషాఢ బ॥ చతుర్థి 1942 సం॥ జూలై 31 శుక్రవారం

॥ బ సా 6-40 పూ॥ భా॥ రా॥ 8-33 వర్జ్యం లేదు.

బ॥ పంచమి ఆగస్టు 1 శనివారం

॥ బ సా 6-1 ఉ॥ భా॥ రా॥ 8-41 వర్జ్యం ఉ॥ 6-12 మొ॥ 7-48 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ జూలై 30 తేది గురువారము

రైతు ఋణపరిష్కార శాసన సవరణ

వ్యవసాయక ఋణపరిష్కార శాసనమును సవరించుటకు ప్రభుత్వమువారిపుడు ప్రకటించిన బిల్లు చాల ముఖ్యమైనది. 1938 సంవత్సరమున నిశ్చట్టము గావింపబడినపుడు, వ్యవసాయకుని ఋణము మొత్తము నెటుల తగ్గించవచ్చునో సూత్రమే శాసించిరి. కాని, చట్టము ప్రకారము తగ్గిన మొత్తమును పుచ్చుకొని బాకీ పరిష్కారమై పోయినటుల రసీదు నొసగవలెనని ఋణదాతను అడుగుటకు గాని, అత డటుల పరిష్కారము గావించుకొననియెడల, తనంతట దానుగ కోర్టునకు జని, ఈ చట్టముక్రింద చెల్లింపవలసిన బాకీ మొత్తమును నిర్ణయింప జేసుకొనుటకు గాని బాకీదారునకు ప్రత్యేకముగ అధికారమునొసగియుండలేదు. ఋణదాత తానుగ న్యాయస్థానమున దావా వేసినపుడు మాత్రమే, వ్యవసాయకులు ఈ చట్టమునుసరించి బాకీ మొత్తమును తగ్గింపవలెనని కోరవచ్చును. ఋణదాత దావా చేయకుండ పూరకొనినచో, చట్టము ప్రకారమియ్యదేలిన మొత్తమును చెల్లించి పరిష్కార మొనర్చుకొనుటకు రైతు బాకీదారునకు అవకాశము లేకపోవుచున్నది. ఈ చిక్కును గమనించి, ప్రభుత్వమువారు, చట్టముక్రింద రైతు బాకీదారు తీర్చవలసిన బాకీ మొత్తము లను తేల్చవలసిన దని కోరుచు న్యాయస్థానములయందు దరఖాస్తు చేయుటకధికార మొసగుచు చట్టము క్రింద నిబంధనలు గావించిరి. కాని అట్టి నిబంధనలను గావించుటలో ప్రభుత్వమువారు మక్కువగల అధికారము నతిక్రమించిరని, ఇటీవల న్యాయస్థానములలో తీర్పులు జరుగుటచే, ప్రభుత్వమువారిపుడు, శాసనమునందే, పై మార్పులు గావించుచు ప్రస్తుత మీ బిల్లును ప్రకటించిరి.

ఈ బిల్లు ప్రకారము, రైతు బాకీదారులే గాక, ఋణదాతలు సూడ, రైతుఋణపరిష్కార శాసన ప్రకారమియ్యదేలు మొత్తమునిర్ణయింపవలెనని కోర్టులో దరఖాస్తు చేయవచ్చును. ఉభయులలో నెవరి దరఖాస్తుమీద, కోర్టువారు బాకీ మొత్తమును నిర్ణయించి నను గూడ, ఋణదాత కోర్టుఫీజును చెల్లించి, పరిష్కారమును డిక్రీగా మార్చుకొని అమలు జరుపుకొనవచ్చును. అంతవరకు రాకపూర్వమే రైతు బాకీదారు ఋణము మొత్తమును చెల్లించునెడల, డిక్రీచర్యలతో నిమిత్తము లేకుండగనే, బాకీపరిష్కారమై పోవును. కనుక, ప్రభుత్వమువారిపుడు ప్రకటించినబిల్లు ఉభయపక్షములకును లాభకరమగుటయే గాక అనవసరమగు వ్యయప్రయాసలను గూడ చాలవరకు తొలగించును.

రష్యా స్థితి

రాస్టావ్ నగరము శత్రువశమైన పిదప, రష్యాయుద్ధపరిస్థితులు త్వరితముగ క్లిష్టమగుచున్నవి. డాన్ నదిమలుపునుండి, వాల్గానదిపై గల స్టాలిన్‌గ్రాడు నగరముపైకి శత్రువులు వాయవ్యమునుండియు నైరృతి భాగమునుండియు గూడ చొచ్చుకొని వచ్చుచున్నారు. రాస్టావ్ నుండి దక్షిణముగ మరికొన్ని సేనలు సాగివచ్చుచు స్టాలిన్‌గ్రాడు—క్రస్నోడరు రైలు మార్గమును ఛేదించినటుల గూడ దెలియుచున్నది. కాకేసియా యుద్ధఫలితముపై లేటులున్నను, స్టాలిన్‌గ్రాడు మార్గమును శత్రువులు అరికట్ట గలుగుచో, కాకేసియానుండి పెట్రోలియం రవాణా మార్గములు లేక, రష్యాకు సప్లయిలు తగ్గిపోవును. అంతమాత్రమున, రష్యా నిరుత్సాహ మందునని భయపడ నక్కరలేదు. కాని, పైమ్ను పత్రిక సూచించినటుల, రష్యాయొక్క బలము చాలవరకు తగ్గిపోవు నని అంగీకరింపకతప్పదు. అట్టి స్థితిని తప్పించుటకు టాంమొషెంకో సేనాని, తన సైనికబలము నంతను వినియోగించి నిరోధించుచుండెనను విషయము నిజమే. కాని, ఈ పరిస్థితులలో జర్మను యుద్ధయంత్రమును జయప్రదముగ నిరోధించుట ఒక్క రష్యాకు మాత్రమే సాధ్యమగు కార్యము గాదు. రష్యా దుర్బలమై పోవుచో, సంగ్రామపరిస్థితులయందు గల్గు మార్పుల నూహించుకొనుట కష్టము గాదు. కనుక, సమయము మించి పోకమునుపే, జర్మను ఉద్ధృతమును రష్యనులపైనుండి ఇతరరంగములకు మరల్చుకొనుటకు మిత్రమండలి వెంటనే ప్రయత్నింపవలసియున్నది.

వ్యాఖ్యలు-విమర్శలు

లండన్ 'డెయిలీ హెరాల్డ్' పత్రిక కాంగ్రెసువారినిగూర్చి వ్రాసిన వ్రాతలు భారతప్రజలకు ఆగ్రహాన్ని, బాధనూ కలిగించినవని చెబుతూ అఖిలభారత కిసాను సభాధ్యక్షుడైన శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ గారు 'డెయిలీహెరాల్డ్' కు ఈ విధంగా సలహా యిస్తున్నారు. "భారతదేశ స్వాతంత్ర్యం ప్రపంచ స్వాతంత్ర్యానికి ప్రధానమైనది. భారత స్వాతంత్ర్యాశయం పట్ల సానుభూతివహించే మిత్రులందరూ భారత ప్రభుత్వాన్ని భారత ప్రజా ప్రతినిధులకు అప్పజెప్పేటట్లు బ్రిటిషు ప్రభుత్వంవారిని బలవంతపెట్టాలి. బ్రిటిషువా రట్టిరాజ్యాంగ పరిజ్ఞానాన్ని ప్రదర్శిస్తే ఫేసిజాన్ని నియంత్రణం చేయటానికి భారతీయులు నడుములు బిగిస్తారు."

* * *

'డెయిలీహెరాల్డు' పత్రిక చేసిన సలహాగాని, సర్ స్టాఫర్డు క్రిప్సు కావించిన ప్రసంగంగాని, ఇతర బ్రిటిషు, అమెరికన్, ఆంగ్లో ఇండియన్ పత్రికలు చేసే విరుద్ధ ప్రచారంగాని భారత ప్రజలు తమ సహనాన్ని కోల్పోయేటట్లు చేస్తున్నవి. ప్రభుత్వ తాబేదారులూ, మితవాదనాయకులు పలువురు పలువిధాలుగా కాంగ్రెసు తీర్మానాన్ని విమర్శించినప్పటికీ కిసానులూ, కార్మికులూ తదితర జనసామాన్యం యావత్తూ కాంగ్రెసు వైఖరిని పూర్తిగా బలపరుస్తున్న దనటానికి ఏమాత్రం సందేహం లేదు.

* * *

ఇరోడ్ల పెరంబూరులో జరిగిన మద్రాసు సదరన్ మహారాష్ట్ర రైల్వే ఉద్యోగస్థుల సమావేశవారు కాంగ్రెసు వర్కింగుకమిటీవారి నిర్ణయాలను ఆమోదించి, కాంగ్రెసు వైఖరిని సమర్థించారు. విడుదల చేయబడిన కమ్యూనిస్టులు కాంగ్రెసుకు ప్రతికూలంగా ప్రచారం సాగించగలరని గంపెడాసతో వుండిన ప్రభుత్వంవారికి ఈకార్మిక కిసాన్ వైఖరి ఆశాభంగం కలిగించక తప్పదు. భారతీయులకు రష్యాపై ఎంత అభిమానం వుండినప్పటికీ, భారతదేశం ఆత్మవినాశకరమైన విధానాన్ని ఎన్నటికీ అవలంబించదు. రష్యాలో జరిగేయుద్ధం ప్రజాయుద్ధం అనటానికి ఏమాత్రం సందేహం లేదు. భారతదేశానికి స్వాతంత్ర్యం అనురిగట్లయితే భారతీయులు చేసే యుద్ధంకూడా ప్రజాయుద్ధంగా మారుతుంది. ముందు బ్రిటిషువా రందుకు పూనుకోవాలి.

* * *

చెన్నపురి పౌరులకు ఆహారపదార్థాలు అందుబాటులో వుంచగలందులకు కార్పొరేషనువారు డిపోలను స్థాపించవలెనని ఇదివరలో మేము సూచించివున్నాము. కార్పొరేషన్ తరపున డిపోలను స్థాపించటానికై రు 25 లక్షలు అప్పు మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వంవారిని కోరుతూ కార్పొరేషను సభ్యులు కొందరు రాబోవు సభలో ఒక తీర్మానం ఉపపాదించబోతున్నట్టు తెలుస్తున్నది. ఈ తీర్మానం కార్పొరేషను సభ్యులందరూ ఆమోదించవలెననీ, ప్రభుత్వం వారు తీర్మానాన్ని అమలు జరపటానికి తోడ్పడవలెననీ మేము కోరుతున్నాము. ఏ. ఆర్. పి. యేర్పాటులకూ, యుద్ధప్రచారానికి విరివిగా ఖర్చుపెట్టుతున్న ప్రభుత్వం వారు పౌరుల ప్రధాన సౌకర్యాలలోసం ఈమాత్రం సహాయపడకపోరని మావిశ్వాసం.

* * *

అమెరికన్ ప్రజాభిప్రాయం ఎంత చంచలమో, భారత ప్రజాశయాలపట్ల అమెరికనుల సానుభూతి ఎంత అవిశ్వసనీయమో రోజు రోజు నెలువడుతూన్న అమెరికన్ ప్రజాభిప్రాయపరంపరను బట్టి తెలుసుకోవచ్చు. ఇంతకుపూర్వం జర్మనీలో అమెరికన్ రాయబారిగా వుండివచ్చిన జేమ్సు బెర్గార్డ్‌గారు గాంధిగారిని గురించి ఇలా అంటున్నాడు. "నాలుగుకోట్ల అస్పృశ్యులను బానిసత్వంకంటె అధమస్థితిలో అణచిపెట్టిన హిందువులు గాంధిగారి దొంగదెబ్బ తీసే యుద్ధమనంలోనా మనలను కలుగజేసుకోమని కోరినా ప్రయోజనం లేదు."

* * *

అమెరికన్ హృదయక్షేత్రంలో తాము నాటిన విషబీజం మొలకలెత్తి, ఆకుతొడిగి, పుష్పించి, ఫలించుతున్నందుకనే సర్ స్టాఫర్డు ప్రభృతులు సంతసించవచ్చు. కాని, అమెరికను లిట్టి వైఖరిని వహించటంవల్ల బ్రిటిషువారికిగాని, తమకుగాని, మిత్రరాజ్యాలవారు దేనికొరకైతే యుద్ధం చేస్తున్నామని ప్రకటిస్తున్నారో అట్టి ప్రపంచాభ్యుదయానికి గాని మేలుచేసినవా రవటం లేదు.

* * *

అస్పృశ్యత హిందూసంఘానికి మచ్చ నంటే; కాదనటానికి వీలులేదు. అస్పృశ్యతను తొలిగించవలసిన రాజకీయపక్షం ఏదిగాని భారతదేశంలో లేదు. అస్పృశ్యతను నిర్మూలించటానికి కాంగ్రెసుకంటె ఎక్కువ పాటుబడిన రాజకీయ సంస్థకూడా మరొకటి లేదు. కాని, అస్పృశ్యత భారత స్వాతంత్ర్యానికి ఆటంకమా? అట్లయిన, అమెరికాలోని నీగ్రోలు హరిజనులకంటె నీచంగా చూడబడుచున్నారు గదా, అమెరికనులు స్వాతంత్ర్యానికి అనర్హులేగా!

* * *

అమెరికాలో నీగ్రోలస్థితితో పోల్చితే, భారతదేశంలో హరిజనులస్థితి ఎంతో మేలని చెప్పవచ్చు. నీగ్రోలను యుద్ధపరిశ్రమలలో చేర్చుకోరాదనే నిషేధాన్ని అధ్యక్షుడు రూజువెల్టుగారిమధ్యనే తొలగించవలసి వచ్చింది. భారతదేశంలో హరిజనులు శాసన సభ్యులు, మంత్రులు, ప్రభుత్వ కార్యనిర్వాహక సభ్యులుగా నున్నారు. అమెరికాలో నీగ్రోలు నాటికీ, నేటికీ అణగద్రొక్కబడుతూనే వున్నారు. గెరార్డుగారు పరుల కళ్లల్లో నలుసులు కనిపెట్టేముందు తమకంట్లో నూలాలనుతీసివేసుకోటం మంచిది.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, జూలై 29.—

బి. సి. నారాయణమీనవుగారు సెలవునుండి రాగానే ఆంధ్ర మెడికలు కాలేజి ప్రొఫెసరుగ నియమింపబడిరి.

ఎల్. హెచ్. కార్నిషుగారు మిలిటరీ మ్యాటినుండి రాగానే మచిలీపట్నం పోర్టు ఆఫీసరుగ నియమింపబడిరి.

ఎం. కృష్ణమీనవుగారు, అనంతపురం జిల్లా సూపర్నెంటు జులయి 9 నుండి 3 నెలలు సెలవొసంగబడిన.

డిస్ట్రిక్టుకలక్టర్లు:—పి. బి. బాసిరాజుగారు కృష్ణాజిల్లా డిస్ట్రిక్టు కలక్టరు బెజవాడ గ్రేయిను కంట్రోలు ఆఫీసరుగను, అక్కడనున్న పి. వి. మాధవరావు నాయుడుగారు కృష్ణా జిల్లా డిస్ట్రిక్టుకలక్టరుగను మార్చబడిరి.

సి. కొండలరావుగారు, చిత్తూరు తాళ్లూరు మార్పుగోదావరి డిస్ట్రిక్టుకలక్టరుగను, అక్కడున్న ఖాన్. బా. జి. అబ్దుల్ సత్తారుగారు, మి॥ గోదావరి కలెక్టరుగారి పర్సనలు అసిస్టెంటుగాను మార్చబడిరి.

సి. సాంబయ్య పంతులుగారు సెలవందరం నేలం ప్రజాకోర్టు డిస్ట్రిక్టుకలక్టరుగ నియమింపబడిరి.

కాలాచవద్ద రష్యాసేనల కేంద్రీకరణము

మార్షలు టిమొషెంకో ప్రయత్నములు

డాన్‌నది తూర్పున గొప్పటాంకుయుద్ధము

నరోనెజు ప్రాంతమున బాహాబాహి పోరాటము

లండన్, జూలై 30:—

మార్షల్ టిమొషెంకో, రిజర్వులను యుద్ధములోనికి తెచ్చుచున్నాడని డాన్ నులపు యుద్ధరంగమునుండి వచ్చిన కడపటి వార్తలవలన తెలియుచున్నది. అనేక స్థలములలో నాజీలవత్తిడి తగ్గుచున్నది. స్టాలిన్‌గ్రాడు పశ్చిమమున జర్మనులు నదిదాటలూలకపోయిరి. అథవా కొంతమంది దాటినచో వారిని రష్యావారు నాశముచేసిరి.

కాలాచ్‌వద్ద గొప్ప రష్యాసేనలు

లండను, జూలై 29:—

స్టాలిన్‌గ్రాడ్ పశ్చిమమున, డాన్‌నది మీద నున్న కాలాచ్‌వద్ద రష్యావారు బ్రహ్మాండమైన ఆయుధ బలములను సమావేశపరిచియున్నారని స్టాక్‌హోమునుండి వార్తలు వచ్చినవి. ఈ వార్తలను విషీ రేడియో ఉల్లేఖించెను. కాలాచ్ మిట్టలను రష్యావారు వదలకుండ రక్షించుచున్నారు. కాని ఆ ప్రాంతమునకు దక్షిణముగా డాన్‌నది దాటిన జర్మను సేనలు పార్శ్వభాగమునుండి ఈమిట్టలపైదాడిచేయనవకాశము కలదని వార్తలు తెలుపుచున్నవి. గత 24 గంటలలోను, జనరల్ వాన్ బెక్ మిలియాంస్కయా ప్రాంతమునందు తన స్థావరములను విశేషముగా విస్తరించుకొనెను. స్టాలిన్‌గ్రాడునుండి క్రాస్నడారు నెళ్లు రైల్వేపై జర్మనులు విమానదాడులు గావించి, ఆ రైల్వేను అనేక ప్రదేశములలో పరికట్టిరి. మార్షల్ టిమొషెంకో సేనలు బటేయిస్కునుండి ఉపసంహరించుకొని, కాకససునుండి వెళ్లు ముఖ్య రైల్వేమార్గము మీద, రాస్టాఫ్‌కు 50 మైళ్ళ దక్షిణమున నున్న కూశ్చేవస్కయాపై స్థావరము లేర్పరుచుకొనెను. రాస్టాఫ్ మూర్తుగా గొప్ప సైన్యముతో నది దాటి మూలకనదిచేరిన జర్మనులవలన ఈ సేనలకు గూడ ఉపద్రవ మేర్పడియున్నదని తెలియుచున్నది.

అజాఫ్‌ను జర్మనులు చుట్టుముట్టిరి

రాస్టాఫ్ వైరృతిని జర్మనులు అజాఫ్ రేవును చుట్టు ముట్టిరని విషీ రేడియో తెలిపెను. ఈ రేవు డాన్‌నది ముఖమున నున్నది.

గొప్ప టాంకుయుద్ధము

మాస్కో, జూలై 29:—

డాన్ తూర్పుతీరమున మిలియాన్స్కయా ప్రాంతములో నిన్న ఉదయమునుండి యు టాంకులయుద్ధము నిరంతరముగా జరుగుచున్నది. దాడులు తిరుగుదాడులు యిచ్చట విరామము లేకుండ జరుగుచున్నవి.

జర్మనుసేనల ఒత్తిడి

రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

బటేయిస్కు చుట్టు జర్మనుసేనలు రష్యావారిని చాలబత్తిడి చేయుచున్నవి. దిగువ డాన్‌నది ఎడమపార్శ్వమున అనేకయుద్ధములు జరుగుచున్నవి. నిన్న జర్మనులు చాల చోట్ల నదిదాటినమీదట ఈ ప్రాంతములో పోరాటము విస్తరించినది.

వరోనెజ్ వద్ద ఘోరయుద్ధము

మాస్కో, జూలై 30:—

గురువారము వేకువజామున మాస్కో రేడియో ఈ క్రిందివిధముగా చెప్పెను:—

వరోనెజ్ ప్రాంతమున యుద్ధము ఘోరముగా సాగుచున్నది. చాలస్థలములలో జర్మనులు తిరుగుదాడులు గావించుచున్నారు. జర్మనులింకను క్రొత్తటాంకులను, పదాతిదళములను, శతఘ్నులను యుద్ధంలోనికి తెచ్చుచున్నారు. డాన్‌నది పశ్చిమతీరమున రష్యాసేనలను చుట్టుముట్టవలెనని జర్మనులు ప్రయత్నములు గావించిరి. కాని ఈ ప్రయత్నములను మనవారు భగ్నముచేసి, జర్మనులకు విశేషనష్టము కలిగించిరి. ఇదివరకు జరిగిన ప్రదేశములలోనే యిప్పుడు యుద్ధము జరుగుచున్నది.

సోవియటు అధికారుల ప్రకటన

అర్ధరాత్రి సమయమున సోవియటు అధికారు లీక్రిందిప్రకటన గావించిరి:—

వరోనెజ్‌వద్ద సోవియటుసైన్యములు బాగుగా పోరాటము జరిగెను. ఒక పోరాటము జరిగెను. ఒక పోరాటయుద్ధము ఒక జనావాసమును ఆక్రమించెను. ఈ జనావాసమునందలి కిటికీలలో 500 మంది జర్మనులు సంతులైరి. చాల యుద్ధసామగ్రి రష్యావారి వశమయ్యెను. తమచేతులనుండి జారిపోయిన ప్రదేశములను తిరిగి పట్టుకొనుటకు బుధవారము శత్రువులు ప్రయత్నములు గావించిరి. కాని వారికి నష్టములు విశేషముగా కలుగుటవలన వారు మొదట తామాక్రమించియుండిన ప్రదేశములకు మరలవలసివారైరి.

కాలినిన్ రంగము

రాయిటర్ ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

కాలినిన్ రంగమునందలి రెండు ప్రదేశములలో జర్మనులు మరల దాడిచేసి కొద్ద వ్యత్యాసినవారైరి. ఇచ్చటవారు రెండు పట్టణములమధ్య గల ఒక ముఖ్య రాదారిని పట్టుకొనుట కింకను ప్రయత్నములు గావించుచున్నారు.

ఈరంగములో స్థానికముగా నసేక యుద్ధములు జరుగుచున్నవి.

లెనిన్‌గ్రాడ్ రంగము

మాస్కో, జూలై 29:—

గత రెండురోజులలో లెనిన్‌గ్రాడ్ రంగమునందు జర్మనులు ఘోరమైన తిరుగుదాడులు గావించిరి. టాంకు యుద్ధములు జరిగెను. చాల నష్టముతో జర్మనులు వెనుకకు పోవలసినవారైరి. లెనిన్‌గ్రాడును ముట్టడించి పట్టుకొనెదమని డంబములు పల్కుచు జర్మనులు నగరముపై కరపత్రములు వెదజల్లిరి. చాల ప్రదేశములలో సోవియటుసైనికులే జర్మనులపై దాడులు గావించిరి.

ఫ్రాంసు, బెల్జియములనుండి రష్యాకు క్రొత్త జర్మనుసేనలు

మాస్కో, జూలై 29:—

జర్మను విమానబలములో చాల బలీయమైనదని పేరుగాంచిన రిక్టాఫెను జర్మనీని మానదశము నుహిట్లరు వరోనెజ్ రంగమునకు పంపెను. ఈ దళము రెండువారములనుండి అచ్చట పని చేయుచున్నది. ఈ దళములో నిదివరకే రష్యావారు 112 విమానములను పడగొట్టిరి.

గత రెండు మాసములలో ఫ్రాంసునుండి పోట్లరు 14 సైనిక డివిజనులను, 2 టాంకు డివిజనులను రష్యారంగమునకు పంపెను. ఈపట్టునుండి అతడు రెండు ఫైటర్ దళమును ఒకబాంబుదళమును పంపెనని రెడ్ స్టార్ పత్రిక వ్రాసెను.

జర్మనులు బెల్జియమునుండి సేనలను త్వరత్వరగా రష్యా పంపుచున్నారు. బ్రూజస్ నుండి ఒక మోటారు డివిజను, ఆంట్వెర్పు, లీజ్, బ్రసెల్సునుండి యితర సైనికులు రష్యా వెళ్లిరని సోవియటు న్యూస్ ఏజన్సీ ప్రకటించుచున్నది.

ఉత్తర ఈజిప్టుపై శత్రువిమానదాడులు

అలామీన్ యుద్ధరంగములో ప్రశాంతి

శత్రుసప్లయిబోట్ల సముదాయముపై బాంబులు

కెయిరో, జూలై 27:—

అలామీన్ ప్రాంతంలో యుద్ధము స్తంభించియున్నది.

బాంబులు

ఈజిప్టు ఉత్తరభాగమున ఒక రాష్ట్రముపైన నిన్నరాత్రి శత్రువిమానములు చాలా బాంబులు వేసెను. కాని ఇద్దరు మాత్రమే గాయపడిరి. ఆస్తికి కలిగిన నష్టము చాలా స్వల్పము.

సప్లయిబోట్ల విధ్వంసము

టోబ్రూకు, బెంఘాజీ రాజీల మీదుగా అలామీన్ యుద్ధరంగమునకు సముద్రమార్గమున ఆయుధసామగ్రిని ఇతరసప్లయిలను తెచ్చుచున్న జర్మనుబోట్ల సముదాయముపై గడచిన 3 రోజులవలె నిన్నగూడ బ్రిటిషు విమానికుల బాంబులు ప్రేల్చి విశేషనష్టము కలిగించెను.

టోబ్రూకుపై అమెరికనువిమానములు

టోబ్రూకుపైన బ్రిటిషు అమెరికను విమానములు పోమవారం రాత్రి తీవ్రముగా బాంబుప్రయోగము గావించినపుడు వేపు ప్రదేశములో చాలాచోట్ల భీకరమగు మంటలు బయలుదేరినవి. ఒక శత్రువాహకపు నూటిగా బాంబుదెబ్బ తగిలినది.

డాబ్యాంకాలాన్ద శత్రుసైనిక మోటారు పంక్తుల మధ్యగూడా బాంబులు వేయుటవల్ల అగ్నిజ్వాలలనయినవి.

మద్రాసు రైతుఋణ పరిష్కార చట్టం

సవరణబిల్లు ప్రకటన

కారణోద్దేశముల వివరణ

మద్రాసు, జూలై 30:—

1938 మద్రాసు రైతుఋణ పరిష్కార చట్టమును యింకను సవరించుచు ఒకబిల్లు బుధవారం గవర్నరు సెంటులాజ్లి గెజెటులో ప్రకటింపబడినది. ఈ బిల్లుపై ఆక్షేపణలు సూచన లేమైన తెలుపుకొనగోరువారు అక్టోబరు 18 లోపుగా తెలుపుకోవలెను. ప్రభుత్వమువా రాతరువాత వాటి నాలోచించి నిర్ణయించెదరు.

కారణోద్దేశములు

1938 లో మద్రాసు అగ్రికల్చరిస్టు రిలీఫు ఆక్టు జరిగిన వెంటనే ప్రభుత్వమువారు ఆచట్టం 28 సెక్షనుక్రింద కొన్ని నిబంధనల జేసిరి. ఆ నిబంధనల ప్రకారం కక్షిదారులు చట్టంప్రకారంతగ్గించగా యీయవలసిన మొత్తమును నిర్ణయింపవలసినదిగా కోర్టులో దరఖాస్తు పెట్టుకొనవచ్చును. అంతేకాకుండా, ఆ నిర్ణయము మీదను, చట్టం 18 (1); 19, 20, 22, 23, 24 సెక్షనల క్రింద కోర్టువారు చేయునుత్తరువుల మీదను అప్పీలుచేసుకో వచ్చునను యేర్పాటు గూడ చేయబడెను. ఈ నిబంధనలు ప్రభుత్వమున కాసందర్భమున గల అధికారమును మించిపోయినట్లున్నవి. ఇట్లు మైనవి కావనిన్ని హైకోర్టులో నున్న, కొన్ని సబార్డినేటు కోర్టులలోనున్న ఆక్షేపించిరి. ఆ నిబంధనలనే చట్టమునందు జేర్చి శాసించవలసినదిగా ప్రభుత్వమునకు దెలియజేసిరి. ఈ కారణములచేత ఆ నిబంధనల సారాంశమును చట్టములో జేర్చుటకు నిశ్చయింపబడినది.

సవరణల వివరము

ఈ బిల్లునందు జేయు సవరణలందు యీ క్రింది అంశము లుండును:—

1. చట్టము ప్రకారము తగ్గించిన అప్పు మొత్తము యింత అని నిర్ణయింపవలసిందిగా నిర్ణయాధికారముగల కోర్టుకు బాకీదారుడు గాని ఋణదాతగాని దరఖాస్తు పెట్టుకోవచ్చును.

2. అట్టి నిర్ణయమునకై దరఖాస్తు పెట్టినపుడు, అది పరిష్కారముగాక యున్నకాలములో ఆ అప్పునుసరించి వడ్డీ చెల్లదు. కోర్టువారు అప్పునిర్ణయము చేసిన తర్వాతి గూడా దావా చెల్లదు.

(3) అప్పు మొత్తము నిర్ణయించినపుడు ఋణదాత ఆ మొత్తము మీద కోర్టు ఫీజు చెల్లించినయెడల, కోర్టువారు ఆ మొత్తమునకు డిక్రీనిత్తురు.

(4) బాకీదారుడు కోర్టువారు నిర్ణయించిన మొత్తమును ఖర్చులతోగూడా కోర్టులో చెల్లించవచ్చును. చెల్లించగానే కోర్టువారు అప్పుతీరినట్లు బాకీదారునకు సర్టిఫికేటు నిచ్చెదరు.

(5) కోర్టువారు బాకీమొత్తమును నిర్ణయించినదానిమీదను, 18, 19, 20, 22, 23, 24 సెక్షనులమీద జేసిన ఉత్తరువుల మీదను అప్పీలుచేసుకొనుటకు ప్రత్యేకము ఏర్పాటు చేయబడినది.

అప్పీలుచేసుకొను నిబంధనలు 1939 అక్టోబరు 27 నుంచి అనగా నిబంధనలు అమలులోకి వచ్చినప్పటినుంచి ఆచరణలోనుండును. ఇదివరలో నిబంధనలప్రకారము అప్పీలుచేసుకోగా ప్రభుత్వము ఆ అధికారము నతిక్రమించెనను కారణముచే యే అప్పీళ్లైనను త్రోసివేయబడిన యెడల వాటిని పునరుద్ధరించుటకును, అప్పీళ్లు చేసుకొను కాలము అతిక్రమించిన యెడలగాని యీ బిల్లు శాసనమయ్యేలోగా అతిక్రమించే యెడలగాని కాలదోషమువట్టకుండా గూడా యేర్పాటుచేయబడినది. క్రొత్త సెక్షనులు 19(పీ) 25(ఎ)గా ఉండును. సవరణ చట్టమునందు 6 సెక్షనులు గలవు.

వి. సుందరయ్యగారి అరెస్టు

ఆంధ్ర కమ్యూనిస్టు నాయకుడు

బెజవాడ, జూలై 29:—

నెల్లూరు కమ్యూనిస్టునాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు నిన్న సాయంత్రం గాంధిపార్కులో కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుతవిధానాన్ని వివరిస్తూ మాట్లాడుచుండగా అరెస్టుచేయబడిరి. ఆయనపై అరెస్టువారంటు జారీచేయబడిఉండెను. ప్రభుత్వమువారు ఆయనను పట్టియిచ్చినవారికి రెండు రూపాయలబహుమానము నిచ్చునట్లును ప్రకటించిన విషయము పాఠకులకు తెలిసినదే.

కాని యీ మధ్య భారతప్రభుత్వమువారు కమ్యూనిస్టుపార్టీపై నిషేధమును తొలగించుచు ప్రకటన వెలువడినతరువాత సుందరయ్యగారిపై జారీచేసిన వారంటును ఉపసంహరించుకొన్నట్లు తెలియుచున్నది.

క్షేమప్రదమై
శుభ్రమైన
పరిపూర్ణమగు బిడ్డల ఆహారము
Glaxo
గ్లాక్సో
వేడినీటితో మాత్రమే
ఒక్కక్షణములో
చేయవచ్చును.
యుద్ధపు పూర్వధరలే ఉంచబడినవి.

రూ. 70,000/-ల విలువగల ఆభరణములు
ఇచ్చివేయబడుచున్నవి.

పపంచములో 8 వ చిత్రము అద్భుత పరిశోధనయనగ మా "అమెరికన్ న్యూగోల్డు"న కెట్ట ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను పేర్వడసినది. ఎన్నటికి మాయకుండనందు కెమికల్ బంగారము యిదొక్కటే. దానినుండి నాజూకైన ఆభరణములు చేయబీలగును. అది ప్రజలచేతను, పత్రికలచేతను యేకగ్రీవముగ పొగడ్తల బడసినది. మా యీ "అమెరికన్ న్యూగోల్డు"ను ఇంకనూ వ్యాపింపజేయుటకు 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, ఒకజత ఫాన్సీగాజులు, ఒకజత చెవిపోగులు, 2 చేతి ఉంగరములు గల ఒక శాంపిలు సెట్టును, యీ తగ్గింపు తీసి వేయుకమునుపే వ్రాసుకొనువారికి పంపుచు ఉచితము:—బొమ్మల క్యాటలాగు పూర్తి వివరములతో ఉచితముగా పంపబడును.

NEW GOLD SUPPLY COMPANY,
(A.Pt.M.) P. B. No. 232, LAHORE. 1 (2-94)

ఉచితము! ఉచితము! ఉచితము!



6 గుళ్ల రివాల్వర్లు
లైసెన్సు
అవసరము లేదు

ఆటోమాటిక్ రిపీటర్

దొంగలను, అడవిమృగములను బెదిరించు ఆటోమాటిక్ రివాల్వరు. ఎట్టికష్టము లేక ఆరుపర్యాయములు ప్రేలును, నిజమైన రివాల్వరువలె బ్రహ్మాండమైన ధ్వని చేయును, ప్రేల్చునప్పుడు గవ్వలువచ్చును. అడవిమృగములను, పక్షులను బెదిరించుట కుపయోగపడును. లైసెన్సు అవసరములేదు. ఉచితముగా 35 గుళ్లతో సహా నెం. 7777 వెల రు. 4/8/- ఉచితముగా 45 గుళ్లతో నెం. 8888 వెల రు. 5/13/- ఉచితముగా 55 గుళ్లతో నెం. 9999 వెల రు 6/12/- వేలే వియ్యిగుళ్లు రు. 3/- బెల్టు, కేసు రూ. 1/8/- నూనె రూ. 0-6-0 పోస్టేజ అధికము. 3(2 94)

ఉచితము: ప్రతి పిస్టలుతోను మా లండన్ న్యూగోల్డు ఒక జతం, ఒక ఫాన్సీ మ్యూటోచేతిగడియారం ఉచితంగా యివ్వబడును. ఒకేసారి రెండు పిస్టలులకు కావలసువారికి మూడు ఫ్రీ "న్యూగోల్డు" రిస్టువాచీలు, 3 తులము లండన్ న్యూగోల్డు, పోస్టేజి ఉచితము.

AMERICAN PISTOL SUPPLIERS (A. Pt. M.)
Post Box 232, LAHORE.

ఆంధ్రదేశ వార్తలు

చీరాల

జూలై 24:—బందరు ఆంధ్రా బ్యాంకు వారు వారిప్రాంతాలని ఒకటి ఈవూరిలో మరియూరివారితోక్కటై త్వరలో ప్రారంభించుదు బకు బాంకి అధికారులు తీర్మానించుకొనినట్లు రూఢిగ తెలియుచున్నది. (స్వ. వి.)

సత్తెనపల్లి

జూలై 25:—సత్తెనపల్లి తాలూకా హరిజన విద్యార్థిసంఘమునకు మంటి వెంకట్రామయ్యగారు అధ్యక్షులుగను, చేయుల వంకటేశ్వర్లుగారు ప్రధాన కార్యదర్శిగను ఎన్నుకోబడిరి. (ఇ. వి.)

రేపల్లె

జూలై 26:—ఇచ్చట తాలూకా కాలేజీలో దారుగావున్న శ్రీ సి.వి. థామస్ గారు నరసరావు పేటకు బదిలీ అగుటచేత వీరి స్థానమునకు శ్రీ పరుచూరు తింగయ్య, బౌఫోరుగారి నియమింపబడిరి. శ్రీ సి.వి. థామస్ గారికి సార్థకమై అల్పాహారవిందు జరిగినది. (స్వ. వి.)

సూళూరుపేట

జూలై 22:—ఈదినం సాయంత్రం స్థానిక బోర్డు హైస్కూలు భవనమున సూళూరుపేట హరిజన బీద విద్యార్థి వసతిగృహ ద్వితీయ వార్షికోత్సవము నెల్లూరుజిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ కంగల్లు కోదండరామిరెడ్డిగారి అధ్యక్షతను జరిగినది. (స్వ. వి.)

రాచూరు

తాడేపల్లిగూడెం, జూలై 25:—రాచూరు పంచాయతీ కోర్టునకు బి. నాగయ్య, పి. వెంకన్న, ఎస్. నాగయ్య, కె. వి. రామన్న, జె. సుబ్బారాయుడు, జి. సి. వీరయ్య, పి. సుబ్బారెడ్డి, సి. వీరయ్యగా లెక్కలోబడిరి. (స్వ. వి.)

రాజాం

జూలై 22:— నిన్న యిచ్చటనుండి ట్రాన్సఫరు కాబడిన పంచాయితీబోర్డు సెక్రటరీ అఫీసరు శ్రీయుత నేతి వెంకటశివయ్య బి. ఏ గారికిని, జిల్లా మునసబు శ్రీయుత పి. క్రిష్ణమ్మచౌదరి, బి. ఏ. బి. యల్. గారికిని శ్రీ పి. సూర్యనారాయణరావు పంతులుగారు వీడ్కోలువిందు జరిపిరి. (స్వ. వి.)

బరంపురం

జూలై 26:—ఇచ్చట భీమక్ కవిమణి శ్రీడా॥ మండా వెంకటరమణ ఎం. బి (హోమియో) గారిచే ఆయుర్వేద హోమియో మెడికలు స్కూలు ప్రారంభించబడెను. అభ్యాసపు కాలపరిమితి ఒక సంవత్సరం మాత్రమే. ఆయుర్వేదములో వైద్యరాజు కవిరాజు బిరుదములును, హోమియోలో ఎల్. ఎం. ఎస్. హెచ్. యున్న ఒసంగబడునట. (స్వ. వి.)

గుంటూరు

జూలై 22:—గుంటూరు పట్టణపు గ్రంథాలయ ప్రారంభోపన్యాసము 21-7-42 సాయంకాలము గుంటూరు గవర్నమెంటు ఆస్పత్రిలో ఆంధ్రమహాసభ స్థాయిసంఘ ఉపాధ్యక్షులు శ్రీ మాచేపల్లి రామచంద్రశాస్త్రిగారిచే గావింపబడెను. శ్రీ మందపాటి ఈశ్వరశర్మగారు అధ్యక్షత వహించిరి. (స్వ. వి.)

భీమవరపుకోట

జూలై 21:—నేడిచ్చట "శ్రీవాణీ నవీన గ్రంథాలయ" ద్వితీయ వార్షికోత్సవము శ్రీ శేషగిరిపండి భీమేశ్వరరావు పంతులుగారి అధ్యక్షతను జరుపబడెను.

రాబోవు సంవత్సరమునకు శ్రీ దేవతి సుబ్బారావు శ్రేష్ఠిగారు అధ్యక్షులుగను, శ్రీ దేవతి శ్రీరామమూర్తి శ్రేష్ఠిగారు ఉపాధ్యక్షులుగను యింకను మరి 9 గురు కార్యనిర్వాహక సభ్యులుగను ఎన్నుకొనబడిరి. (జ. వి.)

బెజవాడ

జులయి 21:—బెజవాడ లో అపరేటీవు సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్ యొక్క డైరక్టర్ల ఎన్నిక నిన్నటిరోజున బ్యాంకు ప్రెసిడెంటు సి. రాజగోపాలాచార్యులు అడ్వకేటుగారి అధ్యక్షతను జరిగెను. ఈ క్రిందివారు డైరక్టర్లుగ ఎన్నుకోబడిరి.

1. శ్రీ మూన్ సి. రాజగోపాలాచారిగారు 2. పెసర్ల వెంకటసుబ్బయ్యగారు 3 గోపేటి లక్ష్మీనారాయణగారు 4. కొత్తాని వెంకటరత్నంగారు 5 పర్వతనేని వెంకటసుబ్బయ్యగారు 6. ఇ. వి. బి. రాఘవయ్యగారు (పాతవారు) జె. యస్. చిన్నాచారి 8. రామినేని కోటయ్యగారు 9. కోపెలమూడి వెంకటసుబ్బయ్యగారు 10. యస్. రామకృష్ణయ్యగారు 11. జె. రాజబాబయ్యగారు 12. నట్టికొండ లక్ష్మయ్యగారు 13. పుప్పల రామయ్యగారు 14. అనుమర్లపూడి వెంకట సీతారామాంజనేయులుగారు 15. పబ్బరాజు లక్ష్మీనరసింహరావుగార్లు. (స్వ. వి.)

రాష్ట్రేతరాంధ్రశాఖ

బరంపురం సమావేశం తీర్మానాలు

(స్వకీయవిలేఖరి)

బరంపురం, జూలై 26:—ప్రథమ గంజాం కోరాపుట్టి ఆంధ్రమహాసభ సందర్భములో ఒకభాగముగా ఏర్పడి సమావేశమైన రాష్ట్రేతరాంధ్రశాఖవారిసభలో ఆమోదింపబడిన తీర్మానములు:—

(1) ఈశాఖకు సర్ విజయానంద గజపతి అధ్యక్షునిగా ఎన్నుకోవడమైనది.

(2) ఈశాఖయొక్క పనులను జయప్రదముగ నెరవేర్చుటకు అత్యవసరముగ కనీసము 1000 లు శాంక్షన్ చేయవలసి నదిగా, కార్యనిర్వాహక సంఘమువారిని, ఈ సంఘమువారు కోరుచున్నారు.

(3) రాష్ట్రేతరప్రాంతములందలి ఆంధ్రులు, తమ తమ ఆంధ్రసభలు, సంఘములు కలిగిన చోట్ల తమ నిరు నామాలను, అట్టి సంఘములు లేనట్టి చోట్ల ప్రత్యేకసంఘములను, ఏర్పాటు చేయుంగియు, మీ సంఘ కార్యాలయమునకు (బెజవాడ) తెలుపగలందులకు కోరబడుచున్నది.

(4) ఖరగపురమందలి, రాష్ట్రేతరాంధ్ర విద్యాపరిషత్తును ఆంధ్ర మహాసభి యొక్క శాఖగా, అంగీకరించవలసినదిగా మహాసభ కార్యవర్గమువారికి, యీ సభవారు విజ్ఞాపన చేయుచున్నారు.

(5) ఈ సంఘములో యీ క్రిందివారిని కోడిసభ్యులుగ జేర్చుకొనుటకు అంగీకరించడమైనది:—

1. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు
2. అంగజాల వెంకటేశంగారు (జయపురం).
3. మాచేపల్లి రామచంద్రశాస్త్రిగారు.
4. వైశ్యరాజు కాపిలేశ్వరనాథరాజుగారు

సం. గు. వే. సుబ్బారావు, కన్వీనరు.

పాలకొల్లు మునిసిపలు సంఘం

పాలకొల్లు, జూలై 22:—పాలకొల్లు పురపాలకసంఘ సాధారణ సమావేశము నిన్న సాయంత్రం వైస్ చైర్మన్ గారు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తిగారి అధ్యక్షతను జరిగెను.

నర్సాపురం శ్రీ పునర్వివాహ సహాయక సంఘమునకు ప్రతి సం॥రం రూ 100/- ల చొప్పున గవర్నమెంటువారు అంగీకరించే పద్ధతిని యిచ్చుటకు తీర్మానించిరి.

మున్సిపల్ అధీనములో నున్న లైబ్రరీ నిమిత్తం గవర్నమెంటువారు రు 400/- ల గ్రాంటుక్రింద యిచ్చే పద్ధతిని మున్సిపల్ ఫండ్సునుంచి రు 400/- యిచ్చుటకు శాంక్షను చెయ్యడమయినది.

మున్సిపల్ జవానులకు ఒక్కొక్కనికి రెండేసి ఖద్దరుదుస్తులు యిచ్చుటకుగాను రు 100/- లు శాంక్షన్ చెయ్యడమయినది. (స్వ. వి.)

తాడేపల్లిగూడెం

జూలై 25:—యిచట సబు మేజస్ట్రేటుగా పూర్వల సత్యనారాయణగారు భార్జీ తీసుకున్నారు.

యిచటి పోలీసు సబిన స్పెక్టరు సి. ఎస్. ప్రకాశరావుగారికి నర్సాపురం బదిలీఅయినది. ఎస్. వెంకయ్యనాయుడుగారిచట భార్జీ పుచ్చుకున్నారు.

పై ఉద్యోగస్థులు విందులతో గౌరవింపబడిరి. (స్వ. వి.)

వేనుకొండ

జూలై 22:—ఈయూరి విద్యార్థుల ఫెడరేషను మహాజనసభ నిన్నటిదినం శ్రీ ఆర్. యస్. నాగేశరావుగారి అధ్యక్షతను సమావేశమై 1942-43 సం॥ నకు, శ్రీ పి. నరసింహ శర్మ ప్రెసిడెంటుగను, శ్రీ యస్. చెన్నారెడ్డిగారు, శ్రీ వెంకటరెడ్డి గారు కార్యదర్శులుగను ఎన్నుకొనబడిరి.

స్థానిక శ్రీ కృష్ణదేవరాయ కో-ఆపరేటివ్ స్టోర్సునకు శ్రీ. పి. టి. కృష్ణమాచార్యులు బి. ఎ. బి. యల్. గారు ప్రెసిడెంటుగను, శ్రీ. వి. శ్రీరాములు బి. ఎ. బి. యల్. గారు సెక్రిటరీగను ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

ఈదుపల్లి

నిజాంపట్నం, జూలై 22:—రేపల్లెతాలూకా ఈదుపల్లి గ్రామంలో సత్యనారాయణ గ్రంథాలయ స్థాపన శ్రీ చివుకుల శ్రీనివాసరావుగారి అధ్యక్షతక్రింద జరుపబడెను. గ్రంథాలయ ప్రారంభోత్సవము నిజాంపట్నం టవున్ కాంగ్రెసుకమిటీ అధ్యక్షులను శ్రీ చాగంటి బాలసుందర రావుగారు చేసిరి.

నిన్న సాయంత్రం ఆదిమాంధ్ర పాఠశాల స్థాపన ప్రారంభోత్సవము శ్రీ చాగంటి బాలసుందర రావుగారి అధ్యక్షతక్రింద జరుపబడెను. ప్రారంభోత్సవమును శ్రీ కొమరవోలు నారాయణరావుగారు జరిపిరి. (స్వ. వి.)

ఆంధ్రమహాసభ స్థాయిసంఘం

స్వచ్ఛందసేవాదళం ఏర్పరుపు నిర్ణయం

(స్వకీయవిలేఖరి)

బరంపురం, జూలై 26:—నిన్నటిరోజున ఆంధ్రమహాసభ స్థాయి సంఘమువారు ఉపాధ్యక్షులగు శ్రీ మాచేపల్లి రామచంద్రశాస్త్రిగారి అధ్యక్షతక్రింద సమావేశమైరి. స్థాయిసంఘము విశాఖపట్టణ మహాసభ అనంతరము జరిగిన పనిని గూర్చి సమగ్రముగ చర్చించిరి.

స్వచ్ఛందసేవాదళము

స్వచ్ఛందసేవాదళము నేర్పాటు చేయబడుగూర్చి ఈ క్రింది తీర్మానము చేయబడినది

"ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో మన గ్రామములందు ప్రాణ, మాన, విత్తములను సంరక్షించి శాంతి నెలకొల్పుటకుగాను, ఆంధ్రమహాసభాధ్యక్షత్యము క్రింద నొక స్వచ్ఛంద సేవాదళమును, నిర్మించుటకును, పంపుచూచూచి ఆంధ్రదేశములో ప చేయుచున్న వివిధ స్వచ్ఛందభట సంఘములతో సంప్రదించి తగు ఏర్పాటులు గావించుటకును శ్రీ సుమ్మకిదల వేంకటసుబ్బారావుగారికి సంపూర్ణాధికారము ఇవ్వడమైనది.

అల్ప సంఖ్యాకుల భాషలో విద్య

ద్విభాషా ప్రాంతములలోని పాఠశాలల్లో నేళభాషలలో విద్య గరపుటకు అల్ప సంఖ్యాకుల భాష వారి భాషలలోనుండ విద్యగరపు నేర్పాట్లు చేయవలెనని, చెన్న రాష్ట్రప్రభుత్వమువారిని, ఒరిస్సా ప్రభుత్వమువారిని, ఈ సంఘమువారు కోరుచున్నారు.

నియమావళి-ఒరిస్సాలోని తెలుగుభాగములు

ది 1-4-336 నుండి ఒరిస్సాలో చేర్చబడిన, గంజాం, విశాఖపట్టణ జిల్లాలలోని భాగములు, రాష్ట్రేతర ప్రాంతములు కావనియు ఒరిస్సాలో వీటిని కలుపుటకు ఆంధ్రమహాసభవారు, ఎన్నటికిని అంగీకరింపజాలరనియు ఈ సంఘమువారు నిర్ధారణచేసి, మహాసభ యమావళిలో పూర్వము ఉన్నట్లే, విశాఖపట్టణముజిల్లా, గంజాం జిల్లాలు రాష్ట్రేతరభాగములుగా నుండుటకు నిర్ణయించిరి.

ఆం॥రా॥ ఫాసిస్టువ్యతిరేక విద్యార్థి మహాసభ

—(*)—

శ్రీ కార్నికగారి అధ్యక్షతను గుంటూరులో సమావేశం

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, జూలై 26:—ప్రథమ ఆంధ్రరాష్ట్ర ఫాసిస్టు వ్యతిరేక విద్యార్థిమహాసభ నిన్న సాయంకాలము డేరాహాలులో జరుపబడెను. సభకు శ్రీయుత వి. బి. కార్నిక్ (బొంబాయి) గారు అధ్యక్షత వహించిరి. శ్రీయుత ధరిత్రి గంగూలీగారు (కలకత్తా) సభను ప్రారంభించిరి. సమావేశమునకు ఆంధ్రదేశమునుండి విద్యార్థులు విచ్చేసి యుండిరి.

సమావేశమునకుపూర్వము రాడికల్ పార్టీవారిచే గొప్ప ఊరేగింపు జరుపబడెను.

శ్రీయుత కే. రాధాకృష్ణమూర్తి (అర్జనైజా), శ్రీయుతులు డాక్టరు సి. ఆర్. రెడ్డి, ఫిరోజుఖాన్ నూను, యం. యల్. రాయి, ఈ. వి. రామస్వామి, తదితరుల పంపిన సందేశములను చదివిరి.

తరువాత కె. రాధాకృష్ణమూర్తి గారి విద్యార్థిసోదరులకు స్వాగతి మొసగిరి.

సభను ప్రారంభించుచు శ్రీ ధరిత్రి సంగూలీగారు ఫాసిస్టు తత్వము జాగరకతకు, ప్రజా అభ్యుదయమునకు, శాంతికి, గొప్ప శత్రువని చెప్పిరి.

దానిని నాశనముచేయుటకై పోరాడుచున్న అమెరికా, ఇంగ్లాండు దేశములకు తప్పక యుద్ధములో తగిన సహాయము చేయవలెనని నుడివిరి. కాంగ్రెసునాయకుల వైఖరిని, మహాత్మాగాంధిగారు ప్రారంభించబోవు సత్యాగ్రహ ఉద్యమమును తీవ్రముగా ఖండించిరి.

అధ్యక్షుని ప్రసంగము

తరువాత, అధ్యక్షులవారు మాట్లాడుచు ఈసమయమునందు విద్యార్థులు తటస్థులుగా నుండుటకు వీలులేదనియు, ప్రపంచపు పరిస్థితులు తారుమారగుచున్నవనియు, స్వాతంత్ర్యమునకును, అభ్యుదయమునకు తగినదోహదము నివ్వవలెనన్న, విద్యార్థులు తప్పక తమ కర్తవ్యము ఈసమయములయందు నెరవేర్చవలెనని కోరిరి.

విద్యార్థులు తమ శక్తివంచన లేకుండ ఫాసిస్టు తత్వమును నిరోధించి, ఫాసిస్టువ్యతిరేకప్రచారము చేయుదు రనియు, ఈ ఫాసిస్టు వ్యతిరేకప్రచారములో పాల్గొనుచున్నవారిని అభినందించుచు తీర్మానములు గానింపబడెను.

రాష్ట్ర సంపాదనకు దీక్ష వహించండి

ఐకమత్యంతో పనిచేస్తే కష్టాలు గట్టెక్కుతాయి

గంజాం ఆంధ్రులకు ఉపన్యాసకుమారరాజావారి ఉద్బోధ

బరంపురం, జూలై 27:—మొన్నటిదినం గంజాం కోరాపుట్టి ఆంధ్రమహాసభను ప్రారంభించుచు శ్రీ ఉయ్యూరు కుమారరాజ వారొసగిన ఉపన్యాసము లోని ముఖ్యభాగము లీ దిగువ ప్రకటింపబడినవి:—

ఒరిస్సారాష్ట్రము ఏర్పడినది మొదలు మీరు ఎటువంటి కష్టాలకు లోనుగావలసి వస్తున్నదో పత్రికలలో చూస్తూనే వుంటాము. ఆందోళన చేయనిది ఏ సమస్యయు చక్కబడనేరదు. మీ ఆందోళన సక్రమమైనది కాదని ఎవరూ చెప్పజాలరు. ఉద్యోగాలు లేక, ఉన్నవి తదితరు లెవరో ఎసరు వేసుకు పోతున్న కారణాలచేత జీవనోపాధికి కడు యిడుములు పడుతూ ఎంతోమంది యువకులు అల్లాడుతున్నారు. ఆంధ్రరాష్ట్ర సంపాదనా జైజైధ్వానాలు నలుమూలలా మిన్నుముట్టుచున్నాయి. కాని వారి రోదన అరణ్యరోదనముగానే యింతవరకు పరిగణింపబడుతున్నది.

నిరుత్సాహపడనక్కరలేదు

మనదేశం ఒకభాష-ఒకజాతిలో చేరిపోయేదిగాదు. అనేక భాషలు అనేక జాతులు వున్నాయి. ఇంతమంది ఐక్యం కావాలి. అభిప్రాయభేదాలు వున్నా ఆశయం ఒకటై గుండాలి. ఒరిస్సారాష్ట్ర సంపాదనాంకోశన చాలా తక్కువ. అయినప్పటికి త్వరలో వారికి రాష్ట్రం దొరికిపోయింది. కాని, వారికంటే ముందు ప్రారంభించిన మనకు యింతవరకు రాలేదు. అంతమాత్రంలో మనం నిరుత్సాహపడవలసినపని లేదు. కార్యదీక్ష కావాలి. యుద్ధకు లంతా వడుంగట్టాలి. విజయనగారి అధ్యక్షతను విశాఖపట్టణంలో ఆంధ్రమహాసభ దిగ్విజయంగా జరిగింది. ఇటీవల బెజవాడ బందరు జైజాయులో కలుపుతారనేకబ్బాలు చెలరేగింది. కాని, అది అట్లు జరగదని తర్వాత తేలింది

డోమిసైల్డ్ సర్టిఫికేటు

ఒరిస్సాఆంధ్రుల విషయంలో పట్టుకున్న పట్టిబాధ డామిసైల్ సర్టిఫికెట్ అని తెలుస్తోంది. ఆంధ్రులు యేతత్కారణంగా ఉద్యోగాలు దొరక్క అల్లాడవలసివస్తోంది. డామిసైలు సర్టిఫికెట్ పద్ధతి పోయేవరకు మీ రెవరూ నిద్రపోకూడదు. సంచలనం అన్ని విధాలా చెయ్యాలి. ఒరియా భాష నేర్చుకుంటేనే గాని ఉద్యోగాలు యివ్వనని, 20 సం॥ ఉద్యోగం చేస్తున్న తెలుగువాళ్లు యిప్పుడు ఓడ్రం నేర్చుకు తీరాలని నిర్బంధించడం చాలా అవకతవక. అసందర్భవాదన, కోర్టు ప్రకటనలు, ఓటర్సు లిస్టులు అన్నియు పీలైనన్ని అవసర భాషలలో వుండితీరాలి. ఒక్క ఓడ్రములోనే అవి ప్రకటించడం సబబైనపద్ధతికాదు. ఆంధ్రులందరూ ఐకమత్యంతో పనిచేస్తే మీకోర్కెలు తప్పక నెరవేరుతాయి. మీ కష్టాలు గట్టెక్కుతాయి. రాష్ట్రసంపాదనకు దీక్ష వహించండి. ఆంధ్రులు తాత్కాలిక ఆవేశపరులనే నిందను పారదోలండి. అప్పుడే మనకు జయం సిద్ధిస్తుంది."

"రికార్డు"
సమ్ముకముగా
పనిచేయును

"రికార్డు" గడియారముల నాణ్యతకు యీ సంవత్సరపు రికార్డు అమ్మకములే నిదర్శనము. మీరుకూడ ఏల ఈ పద్ధతిని అవలంబించరాదు? అందమైన ఆకారము 15 జాయల్సు గల మంచి రకము లివర్ గడియారము.

స్టీలుకేసు	రూ. 65
రోల్డుగోల్డు	రూ. 75
9 క్యా॥ గోల్డు	రూ. 150
18 క్యా॥ గోల్డు	రూ. 250

5 సంవత్సరములు గ్యారంటీ.

జలాల్ అండ్ సన్సు,
హెడ్డాఫీసు: 46, (ఎ) రతన్ బజారు,
మద్రాసు.
బ్రాంచీలు:
1242/1, అబిడ్ రోడ్డు, హైదరాబాదు (డక్కన్).
189, మౌంటురోడ్డు, మద్రాసు.
360, ఎ-బి, హవ్సన్ పేట, కంటోన్మెంటు.

సంభోగ రత్నావళి
శుక్లవృద్ధి — స్త్రీసంతోషం
భాగ్యవృద్ధి — వశీకరణం
ఇంద్రియశుద్ధి — కీర్తి
రతిసమయము — కీర్తి
పైపూతలు — అనుభవ చికిత్సలు
ఇంకను అనేక మర్మములు అనుభవయోగములు గల గ్రంథము 100 పేజీలు గలది.
వెల రు. 1-0-0, పోస్టుఖర్చు రు. 0-7-0.
రాజవైద్య H. M. కమాలుద్దీన్,
కావేటినగరం (చిత్తూరుజిల్లా).

బహిష్టు, గర్భము నీ కారణముచే నైనను 4, 5, మాసములలోగా నిలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గవర్నమెంటు రిజిస్టర్డు, నిజారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.
సంతాన నిరోధము "పర్యతి" గవర్నమెంటు రిజిస్టర్డు. గర్భముకారు. ఆరోగ్యమును, చెరవక సక్రమ ప్రసవమును కలిగించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తాత్కాలికము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుడు.
KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A,P,M.)Calcutta.
Phone South 308.

FREE
RADIUM CHEMICAL GOLD
Wanted Agents every where. Particulars Free.
Persons willing to have a Sample Set containing 6 Tolas R C. gold 2 Earings, 2, Bangles 2, Rings must send -/9/- Stamp or M O. in advance for Packing & Postage.
ALLIED TRADERS P.B.No.261 LAHORE

ఆకసము
ఆక్రమించి
గెల్వాండుడు!

గవర్నరు యుద్ధనిధికి

చందా నొసంగి
విమానములను
అధికము
చేర్పించుడు

సంపూర్ణ అహింసాయుత సార్వజనిక ఉద్యమం

క్రమక్రమంగ సమగ్రస్వరూపం దాల్చును

విదేశ పత్రికల ప్రతినిధుల ప్రశ్నలకు మహాత్ముని జవాబులు

వార్ధా, జూలై 26:—

ఈవారం హరిజనపత్రికలో మహాదేవదేశాయిగారిట్లు వ్రాయుచున్నారు:—

వర్కింగుకమిటీ సమావేశం ముగిసిన తరువాత కొన్నిసమస్యలపై గాంధిజీని అడిగి సంపూర్ణ వివరణము తెలుసుకొనవలెననుముస్గురు పత్రికావిలేఖరులు వేచియుండిరి. అంతకుముందునివము గాంధిజీ పత్రికావిలేఖరులతో మాట్లాడినపుడు గూడ వారుండిరి. అయినప్పటికిని వారు ప్రత్యేకముగా తమ దేశములవారు తెలుసుకొనగోరుఅంశములున్నటుల భావించిరి. వారు అడిగిన ప్రశ్నలలో గూడా తమ తమ దేశములలో సామాన్యముగా ప్రతివారు లోనిభంగా భారతసమస్యనుగురించి భావించెదరో అటుల అడిగి తెలుసుకొన ప్రయత్నించిరి. "చికాగో డెయిలీన్యూస్" ప్రతినిధి స్టీల్‌గారు "న్యూస్ క్రానికిలు" ప్రతినిధి స్టూఅర్డు ఎమెనీగారు, "వైజా సెంట్రలున్యూస్ యేజెన్సీ" ప్రతినిధి రిచార్డుడెనుగారు యీ సంభాషణలందు పాల్గొనిరి.

మెనీగారి కెన్నో సందేహాలు భయాలు ఉండెను. సామాన్యమైన ఆంగ్లేయునకుండే సందేహాలు భయాలు ఆయనకున్నవని చెప్పవచ్చును. ఆయన యీ విధంగా ప్రశ్నించెను.

ప్రశ్న:— "మీరు ఉద్యమము యేవిధంగా నడుచునో నాకు తెలియజెప్పెదరా? ఉప్పుశాసనాలను ఉల్లంఘించ మనెదరా? ప్రభుత్వసేవలో నుండువారిని కార్మికులను పనులు మాని రమ్మనెదరా?"

అరాజకం రాకుండా చూచెదను

గాంధిజీ యీప్రశ్నకు పూర్తిగా సమాధానము నొసంగుచు నిట్లుచెప్పెను:

"నిన్న నేను చెప్పినట్లు యీ ఉద్యమ కార్యక్రమములో సార్వజనిక ఉద్యమము గు సంపూర్ణ అహింసాయుతముగ నుండు విధాన మంతయును ఉండును. అందులో మీరు సూచించినవి గూడ చేరును. కాని వెంటనే బ్రహ్మాండమైన కార్యక్రమము ప్రారంభించవలెననే ఉద్దేశము నాకులేదు. ఏ విధంగా ఉద్యమం నడుస్తుందో చూస్తూ ఉంటాను. ఎవరేమన్నప్పటికి యీ ఉద్యమమును నడుపుటలో గూడా ఒక్కసారి సూచాస్తుగా అరాజక మేర్పడి జపాను కనుకూలమగు పరిస్థితులేర్పడ నను యేర్పడేటట్లు చేయటం నాకిష్టంలేదు. నాకు ప్రధానమైనది భారత స్వాతంత్ర్యం. ఒకజాతి అస్తిత్వానికి అది బాలముఖ్యమని నానమ్మకము. అందుచేత నేను యీఉద్యమాన్ని నెమ్మదిగా నడుపుటకు వలయు జాగ్రత్త తీసుకొనెదను. అయితే యిందువల్ల బ్రిటిషుప్రభుత్వమునందు గాని మిత్రమండలి రాజ్యములలోగాని యేమాత్రం చలనంగలగక పోయేయెడల యెంతవరకీ ఉద్యమాన్ని నడుపుటకు వీలగునో అంతవరకు పోయితీరెదను. భారతదేశంలో యేమి జరిగినప్పటికిని అందు మిత్రమండలి రాజ్యముల మీదనే బాధ్యత మోపుట సక్రమమని నా అభిప్రాయము. ఎందుచేతనవగా యుద్ధకార్యములకు ఆటంకము లేమియును యేర్పడ కుండ యుద్ధవిజయమునకు వారు తోడ్పడవలసి యున్నది. మీరడిగిన ప్రశ్న చాల సబబైనది. దానికి నేను పూర్తిగానే సమాధాన మిచ్చినను కొంతవరకు నేనింతకంటె వివరముగా సమాధానము చెప్పలేను. చెప్పకుండా వుండామనిగాని, చెప్పే దేమిటని గాని నా ఉద్దేశ్యముకాదు. నేను యింకను యీ ఉద్యమ కార్యక్రమ వివరములను సిద్ధము చేయలేదు."

ప్ర:—"ఇది ఒక పెద్ద ఉద్యమముగా నుండునా?"

ఉ:— అవును. నేను తలపెట్టినది పెద్ద ఉద్యమమే యగును.

ఉద్యమప్రారంభం ఎప్పుడు

ప్ర:—"సరి, దేశంలో యీ ఉద్యమానికి తగ్గ ప్రోత్సాహం లేకపోతే నోరారీ ఉద్యమ సంరంభాన్ని ప్రారంభించబానికి ముందు యేమైనా యింతకాలంలో ప్రారంభిస్తా" మని తెలియజేస్తారా"?

ఉ:—"అ. భా. కాం. సంఘము వర్కింగుకమిటీ తీర్మానాన్ని పృవపరచేటట్లైతే కొంతవ్యవధి ఉండును. నాకిప్పుడు తోచిన ప్రకారము ఒకటి రెండువారముల వ్యవధి యుండవచ్చును."

ప్ర:—"అయితే కొంత వ్యవధి నిస్తారన్న మాట?"

ఉ:—"తప్పకుండా— ఇదివరలో నెప్పుడీ యుద్యమాన్ని ప్రారంభించినా చేసినట్లే యిప్పుడున్నూ జరుగును."

వైసరాయి ఆహ్వానించిన

ప్ర:—వైస్రాయిగారు మిమ్ములను ఢిల్లీకి ఆహ్వానిస్తే పోయెదరా?."

ఉ:—"తప్పకుండా పోయెదను. ఈ ప్రశ్న అడగటంలో వైస్రాయియు నేనున్నూ మిత్రులమైతి మన్నగూట మీగుళ్ళమరచితిరి. యితే వైస్రాయి అంతటివానికి యేదోఒక ఘరానా వ్యక్తికి స్నేహం ఏర్పడ్డది అని అనవచ్చునోరాదో.—

నిర్బంధాలవల్ల ఉద్యమం నశింపదు

ప్రభుత్వంవారు రదివరలో అనుసరిస్తున్న పద్ధతి తెలిసినవా రవటంచేత ఎమెనీగారు యీ విధంగా నిర్మొగమాటంగా ఒక ప్రశ్న అడిగారు.

ప్ర:— మిమ్ములను మీతో పాటు మిమ్ము అనుసరించే వేలకొలదిమందిని జెయిలుకు పంపితే మీ ఉద్యమము కూలిపోవునా?

ఉ:—"అట్లా జరుగుతుందని నేను అనుకోను".

అని గాంధిజీ కడుపుబ్బనవ్వుచూ సమాధానం చెప్పిరి. "ఈ ఉద్యమంలో యేమైనా పస్తావుంటే మరింత బలం దాని కేర్పడుతుంది."

బర్మా మలయా గుణపాఠము

"శత్రువు చుంగింటవచ్చి ఉండెనే ప్రస్తుతం యీఉద్యమాన్ని ఆపియుంచటానికి మీ ఆజ్ఞేపణ యేమిటి" అని ఎమెనీగారు వాదింప మొదలిడిరి.

గాంధీజీ యీ విధంగా సమాధానం చెప్పిరి:—"ఒక పెద్దప్రమాదమును తప్పించుటకై యీ ఉద్యమసంరంభ మూలోచింపబడెను. క్లిష్టపరిస్థితి వచ్చినపుడు అస్వతంత్ర భారతదేశము సహాయకరముగ నుండుటకు మారు అడ్డు గానుండవచ్చును. జపానీయులు భారతదేశంలో అడుగుపెట్టియుట్లయితే, బర్మాలో, మలయాలో, నాకు తెలిసినంతవరకు సింగపూరులో ఆ దేశీయులు చేసినట్లు భారతీయులు చాలమంది జపాను పక్షమున జేరవచ్చునని కాంగ్రెసు తీర్మానమున నాకు సూచనగలదు. బర్మా అయినా స్వతంత్రదేశమైనట్లైతే అక్కడ యిటువంటిది జరగకుండా ఆపియుండవచ్చు. అట్లు జరుగ లేదు. ఫలిత మెట్టిదో మనకు తెలిసినదే. మేమువానవశక్తిలో సాధ్యమైనంతవరకు మా స్వాతంత్ర్యమును సంపాదించుకొను నిశ్చయముతో నున్నాము. అప్పుడు భారతీయులెవరును చెప్పదగ్గవారు జపానుపక్షమున జేరవలెననే ఆలోచన జేయరు. అప్పుడు జపానుదాడిని నిరోధించు కార్యము మిత్రమండలిదేగాక భారతదేశముదే యగును. అట్లుచేయుట భారతదేశ క్షేమమునకుగూడ అవసరము.

నైతిక ధర్మము

"ఇంత అవ్యవధిగా నీ ఉద్యమం ప్రారంభింపదలపెట్టితే, రష్యా పైనాలకు బాసటయై నిలువవలసిన నైతిక ధర్మబాధ్యత మీపైలేదా? అని ఎమెనీగారు తరువాత ప్రశ్నించిరి.

గాంధిజీ పృచ్ఛకుని ప్రశ్నకు ప్రతిగా భాషాపైశిష్ట్యముతో "ఎవరి నైతికధర్మబాధ్యత యెక్కువ నెదరు? భారతదేశమును స్వతంత్రదేశముగా జేయవలసిన మిత్రమండలిదా లేక మిత్రమండలికి సహాయము జేయవలెనన్న అస్వతంత్ర భారతదేశపుదా" అని అడిగియుండెడివారే. కాని ఆయన అట్లడుగక యిట్లు శాంతముగా ప్రత్యుత్తరమిచ్చిరి. "ఒక్కవిషయం చూడండి. ఇది నాకు ఒక్కడికి సంబంధించిన విషయమైతే మీరు చెప్పినది సాధ్యమేయగును. కాని వర్కింగుకమిటీలోని సభ్యులంతా యేకమై తీసుకొనినప్పటికి ప్రజాసామాన్యము మిత్రమండలి తలపెట్టిన కార్యమున కనుకూలముగా నుత్సాహము రేకెత్తునట్లుచేయుట సాధ్యము కాదు. వారికి అదియెట్టిదో తెలియదు, తెలుసుకో లేరు.

ప్ర॥ "అయితే మీరు ప్రజాసామాన్యము పై గల అసామాన్యపు పలుకుబడితో యేమైనను జేయగలరనే నమ్మకము నాకు గలదు. వారు తప్పక మీరు చెప్పినట్లు వినితీరెదరు"

"నాకు ప్రజలలో పలుబడి లేదు"

ఉ:—మీకు వుండే పలుకుబడి నాకుంటే ఎంతో సంతోషించేవాడను. కాని నామాట నమ్మండి. నా కట్టిపలుకుబడి లేదు. ఇందుకు రెండునిదర్శనాలు గట్టివి తెల్పెదను. నా కాపలుకుబడేఉన్నట్లైతే యెవరికి యేమీబాధ లేకుండా మే మిదివరకే స్వాతంత్ర్యమును సంపాదించియుండెడివారము. నాకు గాని, వర్కింగుకమిటీకి గాని ముస్లింలీగుమీదను, సంస్థానాధీశులమీదను యెట్టి పలుకుబడి లేదని మీకు తెలిసినదే. అది ఒక గట్టి నిదర్శనము. మరో నిదర్శనమున్నది. గతమహాసంగ్రామ సమయంలో నేను అందులో మమైక్యంగా పనిచేసితినన్న సంగతి మీకు తెలిసినదే. బ్రిటిషువారి పక్షాన యుద్ధంలోకి సేనలను జేర్చేపని చేసితిని. నే నాపనిని రయితు సౌకర్యములకోసం బయలుదేరదీసిన జిల్లాలోనే ప్రారంభించితిని. పని బాగా జరిగియుండవలసినదే కాని జరుగలేదు. ఎండమలమల మాడుస్తుంటే మైళ్లకొద్ది తిరిగి ప్రజలకు సైన్యంలో జేరవలసిన అవసరాన్ని తెలియజేసి యుద్ధంలో చేర్చవలెనని కష్టపడితిని. కాని చేయలేకపోతిని. అందుచేత నా పలుకుబడి యేదో పెద్దదని వైటివారికి గనిపించినప్పటికి అది చాలా కొలదిమాత్రమే అని మీకు తెలియగలదు. ప్రజలకేమైన కష్టములుంటే వాటిని తొలగించటానికి ఉద్యమమును ప్రారంభించినప్పుడు నాకు పలుకుబడి ఉండవచ్చు. అందుకు ప్రజలను సిద్ధముగా నుందురు. వారికి సహాయం చేసేవారొకరు కావలసి గూడా యుందురు. అయితే ప్రజలకు అభిరుచిలేని మార్గంలో వారిశక్తి నంతను వదపటానికి తగ్గఫలంకుబడి మాత్రం నాకు లేదు."

ప్ర:—"అయితే, మీ ఉద్యమంలో ప్రజలలో నెవరికి నమ్మకం వున్నదని మీరు చెప్పగలరు"

ఉ:—"ఈప్రశ్నకు స్పష్టంగా జబాబు జెప్పగలిగి ఉంటే బాగుండేది. కాని యిదంతా యిదమిత్థమని చెప్పటానికి తగ్గ విషయం కాదు. నేను ప్రారంభించే ఉద్యమం పరిశుద్ధమైనదని అందు కుపయోగించే దౌర్జన్యరాహిత్య మార్గాలన్నూ పరిశుద్ధము లైనవనిన్ని నమ్మి నేను పనిచేయుచుందును.

"అమెరికనులు ప్రతికూలమై పోతారేమో"

ప్ర:— "వర్కింగుకమిటీ తీర్మానముతో అమెరికనులు ప్రతికూలమైపోతారేమో" అనే భయము మీకులేదా.

ఉ:—"అయితే కావచ్చును. నేను ఎప్పుడును యే ఉద్యమమునుగూడా ప్రపంచ పానుభూతిని వెంటబెట్టుకొని ప్రారంభించలేదు. ప్రతిసారియు నాకు ప్రాతికూల్యము వుంటుండెను. నేను మొదటిసారి దక్షిణాఫ్రికాలో సత్యాగ్రహమును ప్రారంభించినపుడు సర్వత్ర నాకు ప్రాతికూల్యమే గాన్పించెను. నా కప్పటికి సత్యాగ్రహానుభవము యిపుడున్నంత లేదు. అయినను అప్పుడు ఒక వాక్యమును బల్కితిని. లక్షలకొలదిమందిలో మేము యే ఐదారుగురమో అయినప్పటికిని మా యెడల సానుభూతి లేనప్పటికిని మేము మాలోగల బలము మీదను, ఉద్యమధర్మబలముమీదను ఆధారపడియుందుమని చెప్పితిని. ఆ యెనిమిదేండ్లు జరిగిన సంరంభములో అదియే మాకు బలమునిచ్చెను. అమెరికా దేశీయుల సానుభూతి నెందుకు గోల్పోవలెనో నాకు తెలియుటలేదు. బ్రిటిషుప్రజల సానుభూతిమాత్ర మెందుకు గోల్పోవలెను. సంపూర్ణ స్వాతంత్ర్యం గావలెనని న్యాయమైనవాంఛితమును దెల్పునపుడు నా కెందుకు ముందునెనుక లాడవలెను?"

ఉ:— "అమెరికా దేశీయుడుగా నేను ఒకటి చెప్పగలను. ప్రస్తుతసమయంలో స్వాతంత్ర్యం కోసం యిటువంటి ఉద్యమాన్ని ప్రారంభించటం అవ్యక్తమైనపనియని చాలమంది అమెరికనులు భావించెదరు. ఈ ఉద్యమంమూలంగా యీ దేశంలో యెన్నో చిక్కులేర్పడి యుద్ధప్రయత్నాలకు అవరోధము గలిగించును"

ఉ:- "ఈ నమ్మకం కేవలం మౌఢ్యంవల్ల యేర్పడుతున్నది. ఈరోజున బ్రిటను భారతదేశాన్ని స్వతంత్రదేశంగా ప్రకటిస్తే యీ దేశంలో యేవిధమైన చిక్కులేర్పడునో చెప్పగలరా? యుద్ధప్రయత్నాలకు యేమాత్రం భంగం కలుగజాలదు. ఎవరైనా బ్రిటిషు ప్రభుత్వం భారతస్వాతంత్ర్య ప్రకటనజేసి నందువల్ల యుద్ధప్రయత్నాలకు భంగంకలుగుతుందని నాతో వాదించి నన్ను నమ్మించేటట్లైతే అందుకు సిద్ధంగా ఉన్నాను. ఇంతవరకు నాకు యీవిషయంలో సరసమైన వాదం వినబడలేదు."

ప్ర:—"మీకు ఆవిధంగా నమ్మకం కలుగజేసినట్లయితే యీఉద్యమాన్ని విరమిస్తారా?

ఉ:—"తప్పకుండా విరమిస్తాను. ఐతే యీఉద్యమర్మకులంతా యెప్పుడున్నా నాతో సుఖాసుఖి చర్చించటానికి గాకుండా లేమేమో విమర్శలు చేస్తూ ప్రశంసిస్తూ ఉంటారు. అదే నాఆజ్ఞేపణ.

[ఈ వ్యాసం కడపటిభాగాలు రేపటి పత్రికలో ప్రకటింపబడును.]

మదరాసులో వృత్తిపన్ను

మదరాసులో వృత్తిపన్ను రేట్లగూర్చిన 4 వ షెడ్యూలు 8 వ నిబంధనను ప్రభుత్వంవారు మార్చిరి. ఈ దిగువ తెలిపిన రేట్లకు మించి వృత్తిపన్ను వసూలుచేయబడును:—

తరగతి	అర్ధసంవత్సరం రాబడి		అగ్రసం॥ పన్ను గరిష్ట నియమం
1	రూ 9600 లకు మించక		రూ 25
2	7800 లకు మించి	9600 లకు లోనున్నచో	18
3	6000	7800	13
4	4200	6000	9
5	3000	4200	6
6	1800	3000	3
7	1200	1800	2
8	600	1200	1

న్యాయస్థానవార్తలు:

మద్రాసు హైకోర్టు

(౧౧)

హత్యానేరము

ఒకనికి ద్వీపాంతరం తప్పింది
ఇంకొకనికి ఖాయపడింది

(న్యా॥ మాక్లీన్, న్యా॥ హాపెల్)

మద్రాసు, జూలై 29:—

హత్యానేరమునకు ఉత్తర ఆర్కాటు జిల్లా సెమన్సు జడ్జిచే ద్వీపాంతరవాసశిక్ష విధించబడిన ఇద్దరి అప్పీళ్ల సందర్భమున న్యాయమూర్తులు తీర్పునిచ్చిరి.

కేసు వివరములు

ఉ॥ ఆ॥ జిల్లా తిరుపత్తూరు తాలూకా వెళ్లయ గౌండనూర్ గ్రామంలో చిన్నన్ అను ఆదిదాదివిడుని 11-7-1941 తేదిన కందసామి, చినసామి గౌండన్ అను వారలు వైరుగ్యమునచేసి, హత్యజేసి, సాక్ష్యము రాకుండజేసిరని అభియోగము తేబడగ, జిల్లా సెమన్సుజడ్జి తొలిశేరమునకు ద్వీపాంతరవాసశిక్షను, రెండవశేరమునకు మూడేసేండ్లు కఠినశిక్షను ముద్దాయిలకు విధించిరి. దానిపై ముద్దాయిలు హైకోర్టుకు సదరు అప్పీలును దాఖలుచేసిరి.

న్యాయమూర్తుల తీర్పు

న్యాయమూర్తులు అప్పీళ్ళపై తీర్పు నిచ్చుచూ మొదటి ముద్దాయి హత్యలో పాల్గొనెను అనుమానమునకు తావున్నను తగిన సాక్ష్యము లేదని ద్వీపాంతరవాసశిక్షను ఇతరశిక్షను గూడా రద్దుచేసిరి. రెండవ ముద్దాయి శేరముచేసెనుటకు బలమైన సాక్ష్యమున్నదనుచూ ద్వీపాంతరవాసశిక్షను, కఠిన శిక్షను గూడా ఖాయపరచిరి.

శ్రీ. కే. కల్యాణసుందరం అప్పెలెంట్ల తరపునను, పబ్లిక్ ప్రాసెక్యూటరు క్రౌన్ తరపున వాదించిరి.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూలై 30:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగెడ్డంగులు)	
క్రొత్తరకంమెషిన్‌పప్పు ఆఫీసురకం	52-0-0 52-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) నెల చెక్కురకం	98-8-0 99-0-0
ఎక్సుసెల్లర్	100-0-0 101-0-0
టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి	12-10-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుసెల్లరు	
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	130-0-0

చక్కెర

ప్యారీ యస్. యఫ్. ఓ. ఆర్.	
నెల్లికుప్పం	32-2-6
మదరాసు ధర	34-2-9
"సక్రి"	37-4-9
"కావ్‌పూరు" (గొట్టెమార్కు)	37-4-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 30:— 12-30 గం.

సవరను 1-కి (టోకుధర)	38-14-0
సవరను 1-కి (చిల్లరధర)	38-15-0
మింటుబార్ గోల్డు తులి 1-కి (రెడి)	51-9-0
,, ,, (వాయి)	51-11-0
గోల్డుమూసా తులము 1-కి	51-3-0
సీమవెండి తులము 100-కి (రెడి)	84-12-0
వెండి ,, (వాయి)	83-8-0
వెండి తులం 1-కి	0-13-9

ధాన్యపు ధరలు

మదరాసు, జూలై 30:—

కంచిపప్పు (ఆగ్రా) 195	22-4-9 22-8-9
పంజాబు సెనగలు 205	21-0-9 21-8-9
,, సెనగపప్పు 215	22-8-9 22-12-9
హిందుస్తాన్ శెనగలు 200	18-4-9 18-8-9
,, శెనగపప్పు	20-10-9 20-12-9
స్టీమరు మైదాపిండి 196	25-2-9 25-4-9
తాళంచెవి మార్కు	
తెల్లనిపిండి 196	23-14-9 24-0-9
కందులు 215 పౌ	19-4-9 19-8-9
ఉద్దులు (205 పౌ)	18-0-9 18-8-9
పడాణి (200 పౌ)	19-8-9 19-12-9

బొంబాయి పంటలు

బొంబాయి, జూలై 29:—

అవిసెగింజలు (సెప్టెం)	రూ 8-8-0
వేరుసెనగలు (ఆగస్టు)	రూ 61-6-0

(అ. ప్రె.)

యూరపుదేశపు శాస్త్రజ్ఞుల గొప్ప పరిశోధన

వి. యం. ఆపరేటస్

పది క్షణములలో ఉక్కువంటి పత్తువ చేకూరును. యీ వి. యం. ఆపరేటస్‌ను ధరించినచో రక్తనాళములు పది క్షణములలో బక్కబడును కొలది రోజులలోనే బలము చేకూర్చును. యూరపులో వేలకొలది జనులు తమ జవసత్త్వములను తిరిగి పొంది, జీవితమును ఆనందముగ గడుపుచుండిరి. అపాయకరమైన ఔషధములను సేవించి యింకను నిస్సత్తువచే బాధపడుచుండిన యీ వి. యం. ఆపరేటస్‌ను తొడిసారి వాడిచూడుడు. ప్రశస్తమైన, యూరపులో చేయబడిన ఆపరేటస్ రు. 9/- (10 సం॥ రులు గ్యారంటీ) రెండవ రకము రు 6/-(పోస్టేజి అదనము.) ఉత్తర ప్రత్యుత్తరము లన్నియు రహస్యముగా నుంచబడును.

UNIVERSAL TRADING AGENCY (A. P. M.) AMRITSAR.

గెల్వుడు — మొదటి బహుమతి రు. 10,000

చిక్కులలో నున్న సోదర, సోదరీమణులకు తోడ్పడుడు

అంతేగాక ఒకటి, రెండు, మూడు, నాల్గు తప్పుల యెంట్రీలకు కన్‌సొలేషన్ ప్రైజులు రూ. 10,000

ఈ సంస్థ ప్రస్తుత్యము, రెడ్‌క్రాస్ సొసైటీ కాంగ్రెస్ హిందూమహాసభ, ముస్లింలీగుల తరఫున పనిజేయుచు, వాటినుంచి కొంత మందిని నియమించి, వారిచే సదరు రిలీఫ్ ఫండును పంపకము జేయించును.

అన్ని సరియైనసొల్యూషను 1942 సం॥ ఆగస్టు 18 వ తేదిన ప్రకటింపబడును. ఆంగ్ల దినపత్రికలన్నియు సదరు సొల్యూషనును ప్రకటింపప్రార్థన.

రక్షణార్థులకు, కాందిశీకులకు సాయము అవసరమైనంతకాలము యీపోటీ సాగింపబడుచుండును. కాని యీపోటీలో పాల్గొన నిష్టములేనివారు, యీదినన అడ్రసునకు, బహుమతులను, చందాలను పంపవలసినదిగా వినయపూర్వకముగా ప్రార్థించుచుంటిమి.

నేషనల్ కమిటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ రెఫ్యూజీస్, ఇవాక్యూస్, న్యూ ఢిల్లీ.

ఒక అపూర్వమగు పోటీ.

ఈ సదుద్యమమునకు తోడ్పడి, మంచి బహుమతులను పొందుడు.

యిక్కడకు కత్తిరించగాని లేక తెల్లకాగితముమీదగాని పంపుకొనుడు.

Competition No. 102. ఎంట్రీ ఫారము



పిల్లలకు

ఖాళీలు పూరించు పోటీ.

ఆఖరు తేదీ 15-8-42

పూరించు విధము:

1. అంకెలు, 1,2,3,4,5,6,7,8,9,0
2. ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.
3. ఖాళీగానున్న స్థలమును ఒకసంఖ్యతో నింపవలెను. ఆసంఖ్యకు యిరుప్రక్కల నున్న సంఖ్యలతో కలిపినచో మొత్తముసంఖ్య పది వరకు రావచ్చును, గాని ఆ వచ్చు సంఖ్య సరిసంఖ్యగా మాత్రముండవలెను.

అన్ని సరియైన సీల్డుసొల్యూషనుతో సరిపోవునట్లు సరియైన ఖాళీస్థలములో సరియైన అంకెను వేయగల సామాన్యపువిజ్ఞానము మీకు రూ. 10,000/-ల మొదటి బహుమతి సంపాదించును. 1, 2, 3, 4 తప్పుల ఎంట్రీలకు రూ. 10,000/-ల కన్‌సొలేషన్ ప్రైజు యివ్వబడును.

పెనసలతో పూర్తిచేసిన, లేక అసంపూర్తి ఎంట్రీలు ఆమోదింపబడవు. పోయిన, తప్పిపోయిన, లేక ఆలస్యమైన ఎంట్రీలకు యీసంస్థకి బాధ్యతలేదు. గెల్వొందు పోటీదారుడు ఒక్క బహుమతిమాత్రమే పొందును. బహుమతుల మొత్తము దాదాపు వసూళ్లపై ఆధారపడియుండును. ఈసంస్థ యీవిషయములో ప్రకటించిన నిబంధనలకు పోటీదారుడు కట్టుబడియుండును.

ది నేషనల్ కమిటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ రెఫ్యూజీస్, యివాక్యూస్, న్యూ ఢిల్లీ.

ఈసంస్థ యీసందర్భములో నియమించిన షరతులకు, నిబంధనలకు బద్ధుడనై నేను యీ పోటీలో పాల్గొనుచుంటిని. యీసంస్థయొక్క తీర్మానమే న్యాయరీత్యాబద్ధమైనది.

పంతకము _____

పూర్తి చిరునామా _____

ప్రవేశ రుసుము ఒక్క ఎంట్రీకి ఒక్క రూపాయి.

రుసుము యం. ఒ. లేక, పోస్టల్ ఆర్డరు లేక ఆఫీషియల్ రశీదు పంపుము.....

గర్భ నివారణకు, దంపతి-కలహ, హాని లేకుండా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగ అవుటకు రు. 4-4-0. తాత్కాలికముగ 6 మాసములకు రు. 1-4-0. స్రావము, మలబద్ధయిన ప్రసవము, 24 గం॥లలో పూర్తిప్రభావము. వెల రు. 2-5-0. కాంట్రాక్టుకూడ తీసికొనబడును. ప్రత్యేక రిజిస్టర్డు మార్కు కరపత్రములు దొరుకును. తాబులు ఇంగ్లీషులో వ్రాయుము.

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri) Branch:70, CORNWALLIS ST, Calcutta.

హాయ్-హాయ్

"సంజీవి మాల్ టెడ్ ఫుడ్"

సంజీ డిపో
కొత్తపల్లి - (గో. జిల్లా)

ఒక్కగ్లాసు "సంజీవి మాల్ టెడ్ ఫుడ్" కలిపినపాలు, సొమ్మసిల్లిన మీ ప్రాణమునకు హాయిని; బలహీనమైన మీ దేహమునకు పుష్టినీ; సమకూర్చును. ఇది జీవనీయ పదార్థముల (విటమిను) మిశ్రితమైన అమూల్య దేశీయ ఆహార పానీయము.

ఆంధ్ర, వైజాగ్, చిత్తూరు జిల్లాలకు సోల్ ఏజంట్లు:—తటీపర్తి నారాయణమూర్తి అండ్ సన్సు, భీమవరం. (ప. గో. జిల్లా.)

అగ్ని బారినుండి మీ గృహములను కాపాడుకొనుడు



మీ బావులకు కిర్లాస్కర్ పంపులను అమర్చుకొని యీరోజులలో కలుగబోవు అపాయముల నరికట్టుటకు సిద్ధపడవలసిన సమయ మాసన్నమైనది.

Kirloskar

హ్యాండ్ & పవర్ పంపులు.

ప్రతి అవసరమునకు కావలసిన నీటి సరఫరా దిట్టపరచుకొనుడు.

KIRLOSKAR BROTHERS, LTD.....KIRLOSKARVADI.

ఫ్యాక్టరీలు:—మెస్సర్సు ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు అండ్ లెజవాడ బ్రాంచి; మెస్సర్సు కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్, బ్రాంచి, బెంగుళూరు. మెస్సర్సు రెడ్డి అండ్ కంపెనీ, తాడిపత్రి. మెస్సర్సు పంగన్న చెట్టి అండ్ బ్రదర్సు, హోస్పేట.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.